News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

CK NEWS

తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :297 | ఖమ్మం | బుధవారం, నవంబర్ 18, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



ఖరీదైన మద్యం సీసాల్లో
చీప్ లిక్కర్

- క్యాబ్ డ్రైవర్ ఇంట్లో కల్తీ మద్యం తయారీ కేంద్రం
- జానీ వాకర్, డీవర్స్, 100 పైపర్స్ సీసాల్లో చీప్ లిక్కర్ నింపి విక్రయం
- 10 ఫుల్ బాటిళ్లు, 30కిపైగా ఖాళీ సీసాలు స్వాధీనం 2
- ఇద్దరు నిందితుల అరెస్ట్..
- మరో పది మంది కొనుగోలుదారులపై నిఘా



సమ్మక్క సాగర్‌కు అనుమతులివ్వండి!

ఛత్తీస్‌గఢ్ సీఎంకు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

- రాయ్‌పూర్‌లో విష్ణుదేవ్ సాయితో కీలక భేటీ
- నిరభ్యంతర పత్రం త్వరగా జారీ చేస్తామని హామీ
- ప్రాజెక్టుతో ఛత్తీస్‌గఢ్‌లో ముంపు కేవలం 33 ఎకరాలే
- 6.94 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో సమ్మక్క సాగర్
- గిరిజన, వెనుకబడిన ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాలే లక్ష్యం

ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద గోదావరి నదిపై నిర్మించిన బహుళ ప్రయోజనాల సమ్మక్క సాగర్ బ్యారేజీకి వెంటనే నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) జారీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయిని కోరారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టు ప్రాధాన్యం, ముంపు ప్రభావం, నీటి నిల్వ అవసరాలను వివరించారు. ఈ విజ్ఞప్తిపై ఛత్తీస్‌గఢ్ సీఎం సానుకూలంగా స్పందించి ఎన్ఓసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది.

ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద గోదావరి నదిపై నిర్మించిన బహుళ ప్రయోజనాల 'సమ్మక్క సాగర్' బ్యారేజీని పూర్తి చేయడానికి వెంటనే నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) జారీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయిని కోరారు. మంగళవారం రాయ్‌పూర్‌లో ఛత్తీస్‌గఢ్ సీఎంను కలిసి ఈ అంశంపై సమగ్రంగా చర్చించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని వివరాలను వారికి వివరించారు. ఈ భేటీలో ఛత్తీస్‌గఢ్ సీఎం సానుకూలంగా స్పందించారని, ఎన్ఓసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

మిగతా 2 లో



దాడికి ముందే రెక్కీ..

- సీఆర్‌పీఎఫ్ బలగాలపై దాడికి ముందే పక్కా ప్రణాళిక
- సీసీ కెమెరాల్లో ఉగ్రవాదుల కదలికలు!
- ఎదురుకాల్పుల్లో ఉమర్ నిసార్ దార్ హతం

4

గర్ల్‌ఫ్రెండ్‌తో రెస్టారెంట్‌కు..

- అమ్మానాన్న తొలిసారి కలుసుకున్న చోటుకే ప్రేయసితో..
- జ్ఞాపకాలను పంచుకున్న రాహుల్ గాంధీ





రియల్ ఎస్టేట్ సంస్థలకు
రెరా షాక్!

- నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణ సంస్థలపై కొరడా
- సనాలి ఐటీ పార్క్‌కు రూ.25 లక్షల భారీ జరిమానా
- వడ్డీతో సొమ్ము తిరిగి చెల్లించాలని ఆదేశాలు
- అరైన్ ఇన్‌ఫ్రా ఫ్లాట్ వెంటనే అప్పగించాలని స్పష్టీకరణ
- ఆదేశాలు బేఖాతరు చేస్తే మరిన్ని జరిమానాలు 2



పోటీ కాదు.. సహకారమే
మన భవిష్యత్తు!

- భారత్-ఆసియాన్ సదస్సులో ప్రధాని మోదీ పిలుపు
- ప్రపంచ జనాభాలో నాలుగో వంతు ప్రాతినిధ్యం
- శాంతి, స్థిరత్వం, సమష్టి అభివృద్ధే లక్ష్యం

భారత్-ఆసియాన్ దేశాల కూటమి కలిసి ప్రపంచ జనాభాలో దాదాపు నాలుగో వంతుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయని, కాబట్టి మన ఉమ్మడి భవిష్యత్తును కేవలం పోటీ కాకుండా పరస్పర సహకారమే నిర్దేశించాలని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. మంగళవారం ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరిగిన ఇండియా-ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో 11 సభ్య దేశాల నేతలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

రాజన్న ఆలయం వద్ద ఉద్రిక్తత



- ప్రధాన గోపుర శిఖరం తొలగింపుపై దుమారం
- ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా పనులు చేపట్టారంటూ బీజేపీ ఆందోళన
- ఆలయ అభివృద్ధి పనులు నిలిపివేయాలని డిమాండ్
- ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు 2

వెంటిలేటర్‌పైకి విద్యావ్యవస్థ!



- ఇంటర్ బోర్డు రద్దు నిర్ణయంపై కవిత తీవ్ర ఆగ్రహం
- విద్యార్థుల స్థానికత హక్కులకు ముప్పు ఉందని ఆరోపణ
- కార్పొరేట్ విద్యాసంస్థలకు మేలు చేసేందుకేనని విమర్శ

3



మూసీ సుందరీకరణ అవసరమా?

సీఎంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

బధిర మహిళపై
గ్యాంగ్ రేప్

- అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలో ఇద్దరి అరెస్ట్! 2
- తల్లిదండ్రులకు అనారోగ్యమంటూ నమ్మించి దారుణం



విద్యుత్ వినియోగంలో
ఆల్‌టైమ్ రికార్డు

- తొలిసారిగా 20 వేల మెగావాట్లు దాటిన గరిష్ఠ డిమాండ్
- రెండు కొత్త సబ్‌స్టేషన్లు ప్రారంభం.. 2
- రబీకి ముందస్తు ఏర్పాట్లు
- ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క





ఖరీదైన మద్యం సీసాల్లో చీప్ లిక్కర్

క్యాబ్ డ్రైవర్ ఇంట్లో కల్తీ మద్యం తయారీ కేంద్రం

జానీ వాకర్, డీవర్స్, 100 పైపర్స్ సీసాల్లో చీప్ లిక్కర్ నింపి విక్రయం

10 ఫుల్ బాటిళ్లు, 30కిపైగా ఖాళీ సీసాలు స్వాధీనం


ఇద్దరు నిందితుల అరెస్ట్.. మరో పది మంది కొనుగోలుదారులపై నిఘా

క్యాబ్ డ్రైవర్ ముసుగులో కల్తీ మద్యం దందా సాగిస్తున్న ఇద్దరు వ్యక్తులను గ్రేటర్ హైదరాబాద్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ (డీటీఎఫ్) పోలీసులు అరెస్ట్ చేశారు. తక్కువ ధరకు లభించే మద్యాన్ని ఖరీదైన విదేశీ బ్రాండ్ల ఖాళీ సీసాల్లో నింపి, అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. నిందితుల నుంచి కల్తీ చేసిన 10 ఫుల్ బాటిళ్లతోపాటు 30కిపైగా ఖాళీ ఖరీదైన మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. వంగలి అశోక్ (43) గతంలో బగ్గా డిస్టిలరీలో పనిచేశాడు. ఆరు నెలల క్రితం ఆ ఉద్యోగం మానేసి క్యాబ్ డ్రైవర్‌గా మారాడు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో శంషాబాద్ శాతమ్రాయిలోని తన నివాసంలో కల్తీ మద్యం తయారీ, విక్రయాలు ప్రారంభించాడు. మహమ్మద్ యాకూబ్ పాషా (29) నిర్వహిస్తున్న స్క్రాప్ దుకాణం నుంచి ప్రముఖ బ్రాండ్ల ఖాళీ మద్యం సీసాలను అశోక్ కొనుగోలు చేసేవాడు. వాటిని శుభ్రం చేసి, మూతలను జాగ్రత్తగా తొలగించి, ఒక్కో సీసాలో రూ.560 విలువైన డౌన్‌టౌన్ వంటి చౌక మద్యాన్ని నింపేవాడు. జానీ వాకర్, డీవర్స్, 100 పైపర్స్ వంటి ఖరీదైన బ్రాండ్ల పేరుతో ఈ మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ లాభాలు ఆర్జిస్తున్నాడు. ఈ అక్రమ వ్యాపారంపై సమాచారం అందుకున్న కానిస్టేబుల్ ధనుంజయ్.. డీటీఎఫ్ సీఐ నరేందర్‌కు వివరాలు అందించారు. దీంతో నరేందర్ నేతృత్వంలోని బృందం శాతమ్రాయిలోని అశోక్ నివాసంపై ఆకస్మికంగా దాడి చేసింది. అక్కడ కల్తీ మద్యం బాటిళ్లు, ఖాళీ సీసాలను స్వాధీనం చేసుకుని అశోక్‌ను అదుపులోకి తీసుకుంది. అతడు వెల్లడించిన సమాచారం ఆధారంగా ఖాళీ సీసాలు సరఫరా చేస్తున్న స్క్రాప్ దుకాణం యజమాని యాకూబ్ పాషాను కూడా అరెస్ట్ చేశారు. నిందితులు ఈ మద్యాన్ని స్థానికంగా సుమారు పది మందికి విక్రయించినట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. వారిని కూడా త్వరలో అదుపులోకి తీసుకుని విచారించనున్నట్లు తెలిపారు. అరెస్టయిన ఇద్దరితోపాటు స్వాధీనం చేసుకున్న మద్యాన్ని తదుపరి చర్యల కోసం శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. ఈ దాడుల్లో ఎస్సైలు హనుమంతు, నజీర్ పాషా, ఇన్‌ఛార్జి సీఐ భరత్‌కుమార్, సిబ్బంది ధనుంజయ్, అభినయ్, కిషన్, భాస్కర్ పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ సంస్థలకు రెరా షాక్!

నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణ సంస్థలపై కొరడా

సనాలి ఐటీ పార్క్‌కు రూ.25 లక్షల భారీ జరిమానా



రియల్ ఎస్టేట్ రంగంలో నిబంధనలు ఉల్లంఘిస్తున్న నిర్మాణ సంస్థలపై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) కఠిన చర్యలు చేపట్టింది. ప్రాజెక్టుల పేరుతో కొనుగోలుదారుల నుంచి భారీగా సొమ్ము వసూలు చేసి, నిర్మాణాలు పూర్తి చేయడంలో జాప్యం చేయడం, ఫ్లాట్లు అప్పగించకపోవడం, రిఫండ్ హామీలను నెరవేర్చకపోవడంపై స్పందించింది. నిబంధనలు పాటించని సంస్థలకు జరిమానాలు విధించడంతోపాటు, కొనుగోలుదారులకు వడ్డీతో సహా డబ్బులు తిరిగి చెల్లించాలని ఆదేశించింది. మంచిరేవులలో రెరా రిజిస్ట్రేషన్ లేకుండానే 'సనాలి ది ఎడ్జ్' ప్రాజెక్టును ప్రచారం చేస్తున్న సనాలి ఐటీ పార్క్ సంస్థపై అథారిటీ చర్యలు తీసుకుంది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు రూ.25 లక్షల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని 30 రోజుల్లోగా చెల్లించాలని ఆదేశించింది. రెరా రిజిస్ట్రేషన్ పొందే వరకు ప్రాజెక్టుకు సంబంధించిన ప్రకటనలు, బుకింగ్‌లు, విక్రయాలను తక్షణమే నిలిపివేయాలని స్పష్టం చేసింది. కొనుగోలుదారులకు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించిన సంస్థలకూ రెరా ఆదేశాలు జారీ చేసింది. వాసవి రియల్టర్స్ ఎల్ఎల్పీ రూ.49.50 లక్షలను ఏడాదికి 10.85 శాతం వడ్డీతో సహా చెల్లించాలని పేర్కొంది. త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ రూ.41.85 లక్షలు, ఎస్‌వీఎం ఆదిత్య హోమ్స్ రూ.27.16 లక్షలు, భువన తేజ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ రూ.26 లక్షలు, ఆదిత్య స్క్వేర్స్ రూ.17 లక్షలు, బీవీఆర్ ఇన్‌ఫ్రా రూ.7 లక్షలను సంబంధిత కొనుగోలుదారులకు వడ్డీతో సహా తిరిగి ఇవ్వాలని ఆదేశించింది. మియాపూర్‌లోని 'అరైన్ ఎమరాల్డ్' ప్రాజెక్టులో ఫ్లాట్ నంబర్ 502ను కొనుగోలుదారుడికి వెంటనే అప్పగించాలని అరైన్ ఇన్‌ఫ్రా సంస్థను ఆదేశించింది. ఈ ఆదేశాలను అమలు చేయకపోయినా, ఉల్లంఘించినా రెరా చట్టంలోని సెక్షన్ 63 ప్రకారం అదనపు జరిమానాలతోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తాజా నిర్ణయాలతో నిర్మాణ సంస్థల బాధ్యతను నిర్ధారించడంలో, కొనుగోలుదారుల హక్కులను కాపాడడంలో తన వైఖరిని మరోసారి స్పష్టం చేసింది.

సమ్మక్క సాగర్‌కు అనుమతులివ్వండి!

మొదటి పేజీ తరువాయి

ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో భవిష్యత్తు నీటి అవసరాలు భారీగా పెరిగే అవకాశం ఉందని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సమ్మక్క సాగర్ బ్యారేజీలో పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతినివ్వాలని, ప్రాజెక్టుకు సంబంధించిన మిగిలిన అనుమతుల సాధనలోనూ సహకరించాలని కోరారు. తొలుత కాంతనపల్లి వద్ద ఈ ప్రాజెక్టును ప్రతిపాదించగా.. 11,408 ఎకరాల భూమి, 17 ఆదివాసీ గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని గుర్తించి, ఆ ముంపు ప్రభావాన్ని తగ్గించేందుకే నిర్మాణ ప్రదేశాన్ని తుపాకులగూడెంకు మార్చినట్లు వివరించారు. ఈ ప్రాజెక్టు అధ్యయనం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన రూ. 9.883 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఏప్రిల్‌లోనే చెల్లించిందని గుర్తుచేశారు. ఈ మేరకు ఐఐటీ ఖరగ్‌పూర్ తన సమగ్ర అధ్యయన నివేదికను జూలై 30నే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి సమర్పించిందని పేర్కొన్నారు. తుపాకులగూడెం వద్ద నిర్మించడం వల్ల ఛత్తీస్‌గఢ్‌లో కేవలం 33 ఎకరాలు మాత్రమే ముంపునకు గురవుతాయని, అత్యంత భారీ వరదల సమయంలో కూడా ఈ ప్రభావం వంద ఎకరాలకు మించదని ఆ నివేదికలో స్పష్టమైందని తెలిపారు. ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. ఈ బ్యారేజీ పూర్తిస్థాయి నీటిమట్టం +83 మీటర్ల వద్ద దీని నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీలుగా ఉంది. కరువు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాల కోసం గోదావరి జలాలను వినియోగించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఛత్తీస్‌గఢ్‌లో ముంపునకు గురయ్యే భూములకు సంబంధించి భూసేకరణ, నష్టపరిహారం, పునరావాసానికి అవసరమైన నిధులను నిబంధనల ప్రకారం పూర్తిగా చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయినందున, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎన్ఓసీని వీలైనంత త్వరగా జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.



విద్యుత్ వినియోగంలో ఆల్‌టైమ్ రికార్డు

- తొలిసారిగా 20 వేల మెగావాట్లు దాటిన గరిష్ఠ డిమాండ్
- రెండు కొత్త సబ్‌స్టేషన్లు ప్రారంభం..
- రబీకి ముందస్తు ఏర్పాట్లు
- ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణ విద్యుత్ రంగంలో సరికొత్త రికార్డు నమోదైంది. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 20 వేల మెగావాట్ల స్థాయిని అధిగమించింది. సోమవారం (నవంబర్ 16) రాష్ట్రవ్యాప్తంగా 20,018 మెగావాట్ల పీక్ డిమాండ్ నమోదై ఆల్‌టైమ్ రికార్డుగా నిలిచింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, జలవిద్యుత్ ఉత్పత్తిలో సుమారు 4 వేల మెగావాట్ల లోటు ఉన్నప్పటికీ పెరిగిన అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేసినట్లు ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. గతేడాది నవంబర్ 16న 8,522 మెగావాట్లుగా నమోదైన విద్యుత్ డిమాండ్ ఈ ఏడాది అదే తేదీన 12,802 మెగావాట్లకు పెరిగిందని మంత్రి తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే 50.2 శాతం వృద్ధి నమోదైందని, అదనంగా 4,280 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసినట్లు వివరించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తెలంగాణ పవర్ రిపోర్ట్ గణాంకాలను వెల్లడించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని భట్టి విక్రమార్క తెలిపారు. ఇందులో భాగంగా దావూద్‌ఖాన్‌గూడ, బడంగ్‌పేట్ ప్రాంతాల్లో కొత్తగా నిర్మించిన రెండు 33/11 కేవీ సబ్‌స్టేషన్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. వీటి ద్వారా ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నాణ్యత మెరుగుపడటంతోపాటు పంపిణీ సామర్థ్యం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రబీ 2026--27 సీజన్‌లో వ్యవసాయ రంగానికి విద్యుత్ అవసరాలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ లభ్యత, డిమాండ్‌ను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. గృహాలు, వ్యవసాయ రంగం, పరిశ్రమలకు ఎలాంటి అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే ప్రభుత్వ ప్రాధాన్యమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

వేములవాడ రాజన్న ఆలయం వద్ద ఉద్రిక్తత

- ప్రధాన గోపుర శిఖరం తొలగింపుపై దుమారం
- ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా పనులంటూ బీజేపీ ఆందోళన
- ఆలయ అభివృద్ధి పనులు నిలిపివేయాలని డిమాండ్
- ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి, విస్తరణ పనులు తీవ్ర వివాదానికి, ఉద్రిక్తతకు దారితీశాయి. మంగళవారం ప్రధాన ఆలయ గోపుర శిఖరం తొలగింపు ప్రక్రియ చేపట్టడం స్థానికంగా కలకలం రేపింది. ఆగమ శాస్త్ర నియమాలకు విరుద్ధంగా, భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా గోపుర శిఖరాన్ని తొలగిస్తున్నారని ఆరోపిస్తూ స్థానిక బీజేపీ నాయకులు ఆలయం ఎదుట పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఆలయ అభివృద్ధి పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేతలకు పాల్పడుతోందని మండిపడుతూ, తలుపులు నెట్టివేసి లోపలికి వెళ్లేందుకు యత్నించారు. వెంటనే వీటీడీఏ అధికారులు, కలెక్టర్ సంఘటనా స్థలానికి వచ్చి పరిస్థితిని వివరించాలని డినాదాలు చేశారు. ఈ నిరసనలతో రాజన్న ఆలయ పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో.. సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలోని పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డిబోయిన గోపి మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి పనుల పేరుతో ప్రాచీన కట్టడాలు, ఆగమ సంప్రదాయాలకు నష్టం కలిగించవద్దని డిమాండ్ చేశారు. రాజన్న ఆలయం ఎవరి వ్యక్తిగత జాగీరు కాదని, కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవమని స్పష్టం చేశారు. గర్భగుడిని ముట్టుకోబోమని గతంలో చెప్పిన అధికారులు, ఇప్పుడు గర్భగుడి శిఖరాన్ని తొలగించే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. శిఖరం తొలగింపునకు ఎవరు అనుమతి ఇచ్చారు? శృంగేరి పీఠం నుంచి లిఖితపూర్వక అనుమతులు తీసుకున్నారా? అని నిలదీశారు. అనుమతులు ఉంటే వాటిని ప్రజలకు ఎందుకు వెల్లడించడం లేదని ప్రశ్నించారు. స్లాబ్ నిర్మాణం వల్ల శిఖరం కనిపించని పరిస్థితి ఏర్పడటానికి కారణాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు, ఖర్చులు, కాంట్రాక్టర్ల వివరాలను బహిర్గతం చేయాలన్నారు. దక్షిణామూర్తి విగ్రహం, వెయ్యి స్తంభాల మండపం వంటి ప్రాచీన కట్టడాల పరిరక్షణపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ విషయాలపై వాస్తవాలు తెలుసుకునేందుకు త్వరలో బీజేపీ నాయకులు శృంగేరి పీఠాన్ని సందర్శించి పీఠాధిపతులను కలుస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు సిరికొండ శ్రీనివాస్, పొన్నాల తిరుపతిరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రెగుల సంతోష్ బాబు, కౌన్సిలర్లు వంగల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బధిర మహిళపై గ్యాంగ్ రేప్

అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలో ఇద్దరి అరెస్ట్!

నగర శివారులోని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ బధిర మహిళపై ఇద్దరు వ్యక్తులు సామూహిక లైంగిక దాడికి పాల్పడగా.. పోలీసులు వెంటనే స్పందించి నిందితులను అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలో నివసించే ఓ బధిర మహిళను నిందితులు అత్యంత దారుణంగా మోసగించారు. మీ తల్లిదండ్రులకు తీవ్ర అనారోగ్యంగా ఉందని, వెంటనే చూడటానికి వెళ్లాలంటూ ఆమెను నమ్మించి ఆటోలో ఎక్కించుకున్నారు. అయితే తల్లిదండ్రుల వద్దకు కాకుండా ఆమెను ఓ నిర్మానుష్య ప్రాంతానికి బలవంతంగా తరలించారు. అక్కడ ఆమెపై ఇద్దరు నిందితులు సామూహిక లైంగిక దాడికి పాల్పడి పరారయ్యారు. ఈ అఘాయిత్యంతో తీవ్ర మనస్తాపానికి, ఆవేదనకు గురైన బాధితురాలు.. ధైర్యం చేసి కుటుంబ సభ్యుల సహాయంతో నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. బధిర మహిళపై అరాచకానికి పాల్పడిన ఘటనను తీవ్రంగా పరిగణించిన పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుల ఆచూకీని వేగంగా గుర్తించారు. నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు.

కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా!

ఈ నెల 19న సిద్దిపేటలో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

అన్ని బీమా పథకాలను ఒకే గొడుగు కిందకు తేవాలి



ఈ నెల 19న సిద్దిపేటలో నిర్వహించనున్న బహిరంగ సభలో ఇందిరమ్మ బీమా దరఖాస్తుల స్వీకరణ, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా అమలయ్యేలా పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. దీనివల్ల ఉపాధి హామీ కూలీలతో పాటు రాష్ట్రంలోని లక్షలాది మంది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. ఇప్పటికే అమలవుతున్న వివిధ రకాల బీమా పథకాల్లో జీవిత బీమా కింద రూ. 2 లక్షలు, ప్రమాద బీమా కింద రూ. 10 లక్షల వరకు అందిస్తున్నట్లు సమావేశంలో అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం.. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న బీమా పథకాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని, ప్రస్తుతం వారికి అందుతున్న ప్రమాద బీమా ప్రయోజనాలను యథాతథంగా కొనసాగించాలని సూచించారు. కొన్ని శాఖల్లో ప్రస్తుతం ఉన్న రూ. 2 లక్షల జీవిత బీమాను ఇందిరమ్మ బీమా పరిధిలోకి తెచ్చి రూ. 5 లక్షలకు పెంచాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి బీమా భద్రత అందుకుంటున్న వారిలో ఏ ఒక్కరినీ మినహాయించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. సిద్దిపేట బహిరంగ సభలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్న నేపథ్యంలో.. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పంపిణీకి వీలుగా చీరలను తక్షణమే అన్ని జిల్లాలకు తరలించాలని సూచించారు. ఇందిరమ్మ బీమా, చీరల పంపిణీ ప్రక్రియలపై జిల్లా కలెక్టర్లతో వెంటనే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. చీరల పంపిణీలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, ఇందిరమ్మ బీమా పథకంపై విస్తృతంగా ప్రచారం కల్పించి, దరఖాస్తులను గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేశారు.

ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు పత్రాలు అందించిన
గౌరవ బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు..!!



సికె.న్యూస్. సిరికొండ సామాజిక భద్రతే లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు పేర్కొన్నారు.ఈ రోజు సిరికొండ మండలానికి చెందిన వివిధ గ్రామాల 205 మంది ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ గారితో కలిసి పెన్షన్ మంజూరు పత్రాలను గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, దీ=ా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.!!

నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాన్ని
లబ్ధిదారులకు అందజేసిన గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహ

- కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుంది
- గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహ



సికే న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) నవంబర్ 17: నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాన్ని మంగళ వారం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోరుకునే పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బత్తుల శ్రీహరి, ఒకటవ వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, నాలుగో వార్డు సభ్యులు రాచకొండ భార్గవ్, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చి రెడ్డి, చేన్నోజు విజయ చారి, యువజన కాంగ్రెస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు డాకోజి సతీష్, నూతన పింఛన్ల లబ్ధిదారులు జాల జంగమ్మ, పిసాటి కలమ్మ, గుర్రం మల్లికార్జున్, అనందాసు రమేష్, గుర్రం రవీందర్, అశ్వాల ముత్యాలమ్మ, ముప్పిడి మారేస, లింగాల సునీత, గుడ్డేటి పార్వతమ్మ, సామిడి కళమ్మ, గుర్రం నరసింహ, బత్తుల ముత్యాలు, దాసరి భాగ్యమ్మ, బద్రి నర్సమ్మ, బోనకుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన గురు
పౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురు ప్రసాద్



మధిర నవంబర్ 17(సికె న్యూస్)జిల్లా యంఈయఫ్ అధ్యక్షుడు మేళ్ళచెర్వు బాబు,, భారతి ల కుమారుడు వినయ్ వివాహ వేడుకకు ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు మరియు గురుఫౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురుప్రసాద్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, అంగరంగ వైభవంగా జరిగిన ఈ వివాహ వేడుకకు గురుప్రసాద్ హాజరై నూతన జంటకు ఆశిస్సులు అందజేసి దీవించారు, వారి వైవాహిక జీవితం నిత్య నూతనంగా,, ఇతరులకు మాదిరిగా ఉండాలని ఆకాంక్షించారు, ఈ వివాహ వేడుకకు ఉద్యోగ సంఘాల నాయకులు మోదుగు వేలాద్రి, మడుపల్లి బాబు,తేళ్ళూరి శ్రీనివాస్ రావు,ఏడీఈ అంజయ్య, కారుమంచి దయాకర్, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి సుభాష్ బాబు, బొడ్డు సంజీవరావు, కోట ఆదినారాయణ, తేళ్ళూరి యాదగిరి,బొడ్డు కృష్ణయ్య, అద్దంకి గోపాల్ కృష్ణ,దూరి జైరాజ్, విజయ్ రాజు, చెరుకుపల్లి మురళి, మోదుగు వెంకటేశ్వర్లు,దారెల్లి వెంకయ్య, తుంగా గోపాల్ కృష్ణ, డేవిడ్ రాజు, లక్ష్మీనారాయణ, గట్టిగొండ దుర్గయ్య, కొమ్ము ప్రసాద్, సంపంగి వెంకటేష్,సీహెచ్ ఐజాక్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, గొల్లమందల నర్సయ్య, కూసుమంచి మండలం అధ్యక్ష , కార్యదర్శి బిక్షం, రామారావు , మెట్రో రమేష్, ప్రవీణ్ కుమార్ , ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న బి. యస్. కేశవ్ అన్నగారు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :గద్వాల్ నియోజకవర్గంలోని ఎస్ వి ఈవేంట్ హాల్ మరియు 12వ వార్డ్ గంటవిధీ లో జరిగిన రిసెప్షన్ వేడుకలో బి.యస్ కేశవ్ పాల్గొన్నారు రిసెప్షన్ వేడుకలలో బిఎస్ కేశవ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. అక్షింతలు వేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో:- మున్సిపల్ కౌన్సిలర్స్ గువ్వల గోపాల్. .జగదీష్. టి నరసింహ (సంపూర్ణ హోటల్) బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు చిత్తారికిరణ్. కమ్మరి రాము..రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుట్టకు అక్రమంగా మట్టి, రాళ్ళు తవ్వకాలు చేపడుతున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్, రిమాండ్

- ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తవ్వకాలు
- పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు పట్టుబడిన నిందితులు
- అక్రమ మట్టి తవ్వకాలు, అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు
- మావల ఎస్‌హెచ్‌ఓ బి.డి. ప్రేమ్ కుమార్



సికె.న్యూస్. అదిలాబాద్:ఆదిలాబాద్ జిల్లా మావల మండల పరిధిలోని మావల గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు, చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి తరలించేందుకు ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను మావల పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించడం జరిగింది.ఈ నెల 15వ తేదీ సాయంత్రం సుమారు 5:30 గంటల సమయంలో మావల పోలీస్ స్టేషన్‌కు సిబ్బంది తో కలిసి గ్రామ శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఒక చిన్న గుట్ట సమీపంలో జేసీబీ, టిప్పర్ వాహనాలు నిలిపి ఉండటాన్ని, అక్కడ ముగ్గురు వ్యక్తులు మట్టి తవ్వి టిప్పర్‌లో లోడింగ్ చేస్తుండటాన్ని గమనించారు.వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని ముగ్గురు వ్యక్తులను విచారించగా, వారు పాంధేన సతీష్, మోసిన్ ఖాన్, షేక్ నవీద్‌గా గుర్తించారు. మట్టి తవ్వకాలు చేపట్టడానికి, తవ్విన మట్టిని తరలించడానికి సంబంధించి ప్రభుత్వ శాఖల నుంచి పొందాల్సిన ఎలాంటి అనుమతులు లేదా చెల్లుబాటు అయ్యే పత్రాలు తమ వద్ద లేవని వారు అంగీకరించారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా సహజ వనరులను తవ్వడం, అక్రమంగా తరలించడం చట్టరీత్యా నేరమని పోలీసులు స్పష్టం చేశారు. దీంతో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని, సంబంధిత జేసీబీ, టిప్పర్ వాహనాలతో సహా మావల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై మావల పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 772/2026, సెక్షన్ 303(2) దీఓ, సెక్షన్ 3 ఎ్ాాاا

టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా క్షయ వ్యాధి నిర్ధారణ ఎక్స్‌రే క్యాంపు



మధిర నవంబర్ 17(సికె న్యూస్)మధిర మండలం లో చిలుకూరు గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఖమ్మంపాడు సెంటర్,చిలుకూరు గ్రామంలో క్షయ వ్యాధి నిర్ధారణ కోసం ఎక్స్‌రే క్యాంపును నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా క్షయ వ్యాధి లక్షణాలైన రెండు వారాలకు మించి దగ్గు, ఆకలి మందగించడం, శరీర బరువు తగ్గడం, సాయంత్రం వేళల్లో జ్వరం రావడం వంటి లక్షణాలు ఉన్న అనుమానితులను గుర్తించి వారికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలునిర్వహించారు.
క్షయ వ్యాధిని ముందస్తుగా గుర్తించి, సరైన సమయంలో చికిత్స అందించడం ద్వారా దేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని వైద్య సిబ్బంది తెలిపారు. ప్రజలందరూ ఈ ఉచిత వ్యాధి నిర్ధారణ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా మందులు అందించడంతో పాటు, చికిత్సా కాలంలో పోషకాహారం కోసం ప్రతినెలా రూ. 1,000 ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుక్కమల్ల సుధీర్ కుమార్, ఉపసర్పంచ్ నిడమనూరి వంశీకృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సీనియర్ చికిత్స పర్యవేక్షకులు ఎన్. సందీప్, సీనియర్ చికిత్స ల్యాబ్ పర్యవేక్షకులు కె. శివ, జిల్లా ఎక్స్రే కోఆర్డినేటర్ అలీషా,సూపర్వైజర్ లంక కొండయ్య, ఏఎన్ఎంలు భారతి, నాగమణి, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఆశ కార్యకర్త నాగూర్ బీ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాలు- వాతావరణ మార్పులపై శ్రీనిధి విద్యార్థులతో ప్రతిజ్ఞ

ప్రకృతిని కాపాడుకుందాం.. భవిష్యత్తును రక్షించుకుందాం: శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ బి. అంజనబాబు



మధిర నవంబర్ 17(సికె న్యూస్)మధిర మండల పరిధిలోని ఆత్కూర్ గ్రామంలో గల శ్రీనిధి పాఠశాలలో మంగళవారం పాఠశాలకరస్పాండెంట్,ప్రిన్సిపాల్ బి.అంజనబాబు ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావాల వల్ల కలిగే వాతావరణమార్పులు,ఉష్ణోగ్రతల పెరుగుదల, లోటు వర్షపాతం మరియు పర్యావరణంపై వాటి ప్రభావాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ప్రకృతి పరిరక్షణ,పర్యావరణ పరిరక్షణ, నీటి పొదుపు, ఇంధన పొదుపుల ను పాటిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ప్రకృతిని కాపాడుకుందాం. భవిష్యత్తును రక్షించుకుందాం అనే విధంగా విద్యార్థులకు ముఖ్య సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చందు, ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు,విద్యార్థినీ,విద్యార్థులు,అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వచ్చే మార్చి కల్లా నిర్మాణాలు పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలి... జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

బోనకల్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



మధిర నవంబర్ 17(సికె న్యూస్)మధిర నియోజకవర్గంలో బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలోవచ్చే మార్చి కల్లా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాలు పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. మంగళవారం మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం లో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు.నిర్మాణాల్లో అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ నిర్మాణం పూర్తయిందన్నారు. ఆకాడమిక్ 4 బ్లాకుల్లో 3 బ్లాకులు పూర్తయి, ఫినిషింగ్పనులుజరుగుతున్నట్లు, ఒక బ్లాక్ సెంట్రింగ్ వర్క్ పురోగతిలో ఉందన్నారు.
సీనియర్ హాస్టళ్లు 9 లో 5 హాస్టళ్లు పూర్తవగా, ఒకటి మోంట్రింగ్ పురోగతిలో ఉండగా, 3 హాస్టళ్ల నిర్మాణాలు ప్లింత్ లెవెల్ పూర్తయ్యాయని అన్నారు. జూనియర్ 4 హాస్టళ్లకు సంబంధించి స్లాబ్ లు పూర్తయి, ఫినిషింగ్ పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు.కిచెన్ కం డైనింగ్ హాల్ సెంట్రింగ్ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. గ్రౌండ్ లెవెల్ సంప్, ఓహెచ్ఎస్ఆర్ పనులు పురోగతిలో ఉన్నట్లు, టీచింగ్ స్టాఫ్ క్వార్టర్స్ ఎర్త్ వర్క్ పనులు జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతర్గత రోడ్లు పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు.నిర్మాణ పనుల్లో ఎక్కడ ఆలస్యం అలసత్వం ఉండకూడదని గుత్తేదారులకు, అధికారులకు తెలిపారు. యంగ్ ఇండియా పాఠశాల పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణ కార్మికుల సంఖ్యను పెంచుకుని, పనులను మరింత వేగవంతం చేసి, మార్చి కల్లా పూర్తి స్థాయిలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, డిఇ నాగేశ్వర చారి, ఏఇ నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.
జిల్లా పౌరసంబంధాల అధికారి, ఖమ్మం కార్యాలయంచే జారీచేయనైనది.

రాష్ట్రాలు దాటిన రక్త బంధం



సికె.న్యూస్.. నేరడిగొండ:డెహ్రాడూన్ కి చెందిన సీఆర్పీఎఫ్ రిటైర్ అధికారి సంజయ్ కుమార అత్యవసరంగా చికిత్స నిమిత్తం ఎయిర్లిఫ్ట్ ద్వారా హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించగా,రక్తం అత్యవసరం కావడంతో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి గారిని సంప్రదించగా వెనువెంటనే వెళ్లి రక్తదానం చేయడం జరిగింది .అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ప్రతీ ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణ దాతలుగా మారాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది మరియు సీఆర్పీఎఫ్ అధికారి కుటుంబసభ్యులు తదితరులు ఉన్నారు.

మల్లు నందిని విక్రమార్క ను
ఆహ్వానించిన ఆలయ నూతన కమిటీ



మధిర నవంబర్ 17(సికె న్యూస్)మధిరఖమ్మం జిల్లా మధిర మండలం మునగాల (కృష్ణాపురం) గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ మల్లు నందినీ విక్రమార్కను గ్రామ మాజీ సర్పంచ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటిరామారావుఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరవుతానని, తేదీ, సమయాన్ని నిర్ణయించి తెలియజేస్తానని మల్లు నందిని హామీ ఇచ్చినట్లు కర్నాటి రామారావు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ భూక్య నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ కొత్తపల్లి నరసింహారావు, కర్నాటి శ్రీనివాసరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు పోశేపల్లి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

చేయూత పెన్షన్లతో పేదలకు భరోసా

నవంబర్ 19న లబ్ధిదారుల ఖాతాల్లో పెన్షన్ డబ్బుల జమ -- మంత్రి జూపల్లి కృష్ణారావు

సీకే న్యూస్ ప్రతినిధి -- వనపర్తి జిల్లా:
ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న చేయూత పెన్షన్లను ప్రజాపాలనలో మంజూరు చేయడం జరిగిందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.
మంగళవారం పానగల్ మండలంలోని కేఎన్ఆర్ గార్డెన్‌లో కొత్తగా మంజూరైన చేయూత పెన్షన్ల లబ్ధిదారులకు ఉత్తర్వుల ప్రతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నవంబర్ 19న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో పెన్షన్ డబ్బులు జమ అవుతాయని తెలిపారు.
అదే రోజు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. 18 నుంచి 59 ఏళ్ల వయస్సు కలిగిన కుటుంబ యజమానికి రూ.5 లక్షల ఉచిత బీమా కల్పిస్తామని తెలిపారు. పానగల్ మండలంలో రూ.2 కోట్లతో సాంస్కృతిక భవనం నిర్మాణానికి ఉత్తర్వులు జారీ చేసినట్లు, సింగోటం నుంచి గోపాల్‌దిన్నెకు లింక్ కెనాల్ పనులను పూర్తి చేసి సాగునీటి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలో ఇప్పటికే 70 వేల మందికి పైగా పెన్షన్లు పొందుతున్నారని, ప్రతినెలా రూ.17 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పానగల్ మండలంలో కొత్తగా 599 మందికి చేయూత పెన్షన్లు మంజూరైనట్లు వెల్లడించారు.



ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఎంపీడీవో గోవిందరావు, తహసీల్దార్, సర్పంచ్ నాగలక్ష్మి, ప్రజాప్రతినిధులు, పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర కు పూర్వ విద్యార్థుల సంఘం గోల్డెన్ జూబ్లీ కమిటీ వారు వితరణ



మధిర నవంబర్ 17(సికె న్యూస్)మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర ప్రిన్సిపాల్ జి.శంకర్ ఆధ్వర్యంలో కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సంఘం గోల్డెన్ జూబ్లీ కమిటీ సభ్యులు తమ వంతు సహకారాన్ని అందించారు.ఈ సందర్భంగా కళాశాలకు 30 ప్లాస్టిక్ కుర్చీలు, బ్లూ స్టార్ హాట్ అండ్ కోల్డ్ వాటర్ డిస్పెన్సర్, 10 క్రాంప్టన్ ఫ్యాన్లు, ఎల్ఈడీ ట్యూబ్ లైట్లను బహుకరించారు.ఈ సందర్భంగా జుజ కళాశాల ప్రిన్సిపాల్, ఇంటర్ బోర్డు జాయింట్ డైరెక్టర్, కర్నాటి రామ్మోహన్ రావు మాట్లాడుతూ, తాము చదువుకున్న కళాశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి అవసరమైన సామగ్రిని అందించడం అభినందనీయమని తెలిపారు. పూర్వ విద్యార్థుల సహకారం ప్రస్తుత విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు.కళాశాల అభివృద్ధికి సహకరించిన గోల్డెన్ జూబ్లీ కమిటీ సభ్యులకు ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ప్రత్యేకకృతజ్ఞతలుతెలియజేశారు.

రొంపిమళ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కసతీమణి,అమ్మఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని



మధిర నవంబర్ 17(సికె న్యూస్) మధిర మండల పరిధిలోని రొంపి మల్ల గ్రామంలో నూతనంగానిర్మించుకున్నటువంటి బుక్కరాజు లక్ష్మీనర సయ్య పిచ్చమ్మ దంపతుల ఇందిరమ్మ గృహమును ఈరోజు మల్లు నందినివిక్రమార్కప్రారంభించారుఈ సందర్భంగా నూతన గృహప్రవేశం వేడుకను నిర్వహించిన దంపతులకు నూతనవస్త్రాలనుబహుకరించారు. గతపదిసంవత్సరాలుగా ఇల్లు లేక పూరిగుడిసెలో నివసిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు ఐదు లక్షలు ఇల్లు ఇచ్చి నందుకు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి మేము జీవితాంతం రుణపడి ఉంటామని ఇందిరమ్మ ఇల్లునిర్మించుకున్నందుకు మరియుమల్లునందినివిక్రమార్క తో ప్రారంభించుకోవడం గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందని బుక్కరాజు లక్ష్మీ నరసయ్య పిచ్చమ్మ దంపతులు తెలియజేసినారు.
మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఇల్లు లేని నిరుపేదలకు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకుంటుందని తెలియజేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ మాజీ మండల అధ్యక్షులు స్వరంశెట్టి కిషోర్ మధిర టౌన్ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు , రంగా శ్రీనివాస్ , జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరు సత్యనారాయణ రెడ్డి , ఈది అనిల్ కుమార్ , పచ్చారపు సంఘయ్య ,దుంప వెంకటేశ్వర్ రెడ్డి రామచంద్రపురం సర్పంచ్ లీలావతి నరసింహారావు వెంకటాపురం సర్పంచ్ పరుసూరి హరినాథ్ కరివేద రాంబాబు సాలిక సురేష షేక్ జాకీర్ కనకపుడి రాము, రొంపి మల్ల నాయకులు గొల్లమందల శ్రీనివాసరావు, వార్డు మెంబర్ గొల్లమందల రామారావు, గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మారెడ్డి తలప రెడ్డి నారాయణరెడ్డి, ఎర్రమల వెంకటేశ్వర్ రెడ్డి యన్నం రాజశేఖర్ రెడ్డి తలపురెడ్డి గోపిరెడ్డి, శీలం రామిరెడ్డి బలగాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.ద

పేరుకే పేదలకు ఉపాధి హామీ పథకం,

- డిమాండ్ తో కూలీలకు గండి,
- కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం,
- ఉపాధి పేరు మార్చడం కాదు,
- పేదల కష్టాలను మార్చాలి,
- ప్రజలకు చేదు అనుభూతి
- శనివారం డిమాండ్ లేకపోతే సోమవారం పని లేదు,



(సీ కే న్యూస్) చేగుంట/ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రజలకు చేదు అనుభూతిని మిగులుస్తోంది.పాత ఉపాధి హామీ పథకంలో కూలీ పని అడిగితే పని కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా ఉండేది. కానీ కొత్త విధానంలో ప్రతి శనివారం ముందస్తుగా డిమాండ్ నోటీసు చేసుకుంటేనే సోమవారం నుంచి పనికి అర్హులు అవుతున్నారు.శనివారం డిమాండ్‌లో పేరు నమోదు చేయించుకోని కూలీలు ఆ వారం మొత్తం పని కోల్పోతున్నారు. మళ్లీ వచ్చే శనివారం వరకు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.రోజువారీ కూలీ పనులు చేసుకునే పేద ప్రజలు వారం ముందే పనికి వస్తామని చెప్పలేకపోతున్నారు. దీంతో చాలామంది ఉపాధి పనులకు దూరమవుతున్నారు.అంతేకాకుండా ఎన్ఎంఎంఎస్ యాప్‌లో ఉదయం, మధ్యాహ్నం రెండుసార్లు ఫొటో హాజరు తప్పనిసరి కావడం, సర్వర్ సమస్యలు, పనుల్లో 60 రోజుల విరామం కూలీలను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాగితాలపై పని దినాలు 100 నుంచి 125 రోజులకు పెరిగినా, ఆచరణలో మాత్రం పని దొరకడం కష్టంగా మారిందని కూలీలు వాపోతున్నారు.ప్రభుత్వం ఈ నిబంధనలను సడలించి, పాత విధానంలో మాదిరిగా పని అడిగిన వెంటనే పని కల్పించాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

పశువుల గడ్డి డీసీఎం దగ్ధం. త్రుటిలో తప్పిన ప్రమాదం

డ్రైవర్ చాకచక్యంతో తప్పిన పెను ప్రమాదం



(సీ కే న్యూస్) చేగుంట చేగుంట మండలం అనంతసాగర్ గ్రామం నుండి గడ్డి లోడుతో హైదరాబాద్ కు వెళ్తున్న డీసీఎం వాహనం ప్రమాదవశాత్తు కరెంట్ వైర్లు తగలి మంటలకు గురై దగ్ధమైంది. ఈ ఘటనతో స్థానికంగా కలకలం రేగింది.
వాహనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన డీసీఎం డ్రైవర్ యాదగిరి చాకచక్యంగా వ్యవహరించి వాహనాన్ని గ్రామ సమీపంలో ఉన్న చెరువులోకి వాహనాన్ని తీసుకెళ్లాడు దీంతో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. గడ్డి లోడుకు మంటలు వేగంగా వ్యాపించడంతో వాహనం వెనుక భాగం దగ్ధమైంది , డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ప్రాణనష్టం జరగలేదు.

నూతన ఆసరా, సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు

సి కే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:చిన్నంబావి మండలంలో నూతనంగా మంజూరైన ఆసరా (చేయూత) సామాజిక భద్రతా పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పేదలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన వారికి ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పింఛన్ల ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక చేయూత అందుతుందని, వారి జీవనానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు మరియు మండల స్థాయి అధికారులు వివిధ గ్రామాల సర్పంచ్ లు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వివిధ గ్రామాల నాయకులు, పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పిప్పిరిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎంపీ జి నగేష్ గారు.

సికె.న్యూస్. బజార్హత్నూర్:ఈరోజు ఆదిలాబాద్ లిపార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ గోడం నగేష్
బజార్హత్నూర్ మండలం లోని పిప్పిరి గ్రామంలో పులి లక్ష్మీ గారికి సీఎం ఆర్ ఎఫ్ ద్వారా మంజూరు అయిన లక్షణాలు చెక్కును అందజేశారు.అనంతరం అదే గ్రామానికి చెందిన ఏనుగు శ్రీధర్ రెడ్డి గారు ఇటీవల కంటి శాస్త్ర చికిత్స చేయించుకున్నారు వారిని సైతం ఎంపీ గారు పరామర్శించారు.వారితో బజార్హత్నూర్ సహకార సంఘం చైర్మన్ వెంకన్న మాజీ ఎంపీపీ శ్రీమతి శ్రీనివాస్ , మాజీ ఎంపీటీసీ మురళి నాయకులు రవీంద్ర చారి పిప్పిరి గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.ఇ ఈ సందర్భంగా పిప్పిరి గ్రామస్తులు ఎంపీ ఆడదామా పిప్పిడి



గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు పనుల విషయంలో విన్నవించగా వారు డిప్యూటీ సీఎం ఆర్ అండ్ బి మినిస్టర్ గారితో మాట్లాడి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు

అర్హులైన పేదలకు మొండిచేయి.. కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లా?

- సర్వసభ్య సమావేశం నుంచి బీఆర్ఎస్ సర్పంచులు వాకౌట్
- అధికార పక్షం తీరుపై జాలిముడి సర్పంచ్ శీలం కోటేశ్వరి ఆగ్రహం
- అర్హులను కాదని కాంగ్రెస్ కార్యకర్తలకే పథకాలంటూ మండిపాటు
- జీవో 33కు తూట్లు.. ప్రతిపక్ష సర్పంచుల విస్మరణపై ఆవేదన
- అర్హులైన పేదలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునేది లేదు



మధిరనవంబర్ 17(సికె న్యూస్) మధిర మండలం జాలిముడి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతలోపించిందని,అధికార పార్టీ నేతలు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆ గ్రామ సర్పంచ్ శీలం కోటేశ్వరి ధ్వజమెత్తారు.సోమవారం మధిర ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో చోటుచేసుకున్న పరిణామాలపై మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వ తీరును ఎండగట్టారు.
ప్రథమ పౌరురాలికే సమాచారం లేదా?
ఇందిరమ్మ ఇండ్లు,డెయిరీ గేదెల పంపిణీకి సంబంధించి లబ్ధిదారుల ఎంపికలో గ్రామ ప్రథమ పౌరురాలైన తనకు కనీస సమాచారం ఇవ్వడం లేదని కోటేశ్వరి ఆ ప్రకటనలో ఆరోపించారు.అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు అన్ని వివరాలు అందిస్తూ,ప్రతిపక్ష బీఆర్ఎస్ సర్పంచులను అధికారులు ఉద్దేశపూర్వకంగా విస్మరించడం ఎంతవరకు సమంజసమని సర్వసభ్య సమావేశంలో నిలదీసినట్లు పేర్కొన్నారు. తమ ప్రశ్నలకు సరైన సమాధానం రాకపోగా, నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరించడంతో ఆగ్రహించిన బీఆర్ఎస్ సర్పంచులంతా సమావేశాన్ని బహిష్కరించి వాకౌట్ చేసినట్లు తెలిపారు.
జీవో 33 నిబంధనలు ఏమాయె..?
ప్రభుత్వ జీవో నంబర్ 33 ప్రకారం ఇందిరమ్మ కమిటీలకు ఆ గ్రామ సర్పంచే చైర్మన్‌గా వ్యవహరించాల్సి ఉందని కోటేశ్వరి గుర్తుచేశారు.అయితే, బీఆర్ఎస్ సర్పంచులు ఉన్న గ్రామాల్లో ఎక్కడా ఈ నిబంధన అమలుకావడంలేదని,నిబంధనలు పాటించనప్పుడు అసలు ఆ జీవో ఎందుకు జారీ చేశారని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.
అనర్హులకు పట్టం.. పేదలకు అన్యాయం
తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో జాలిముడి ప్రజలు తనను గెలిపించారని,కానీ నిజమైన అర్హులు,పేదలకు పథకాలు అందకుండా కాంగ్రెస్ నేతలు అడ్డుపడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలను కాదని, కేవలం అధికార పార్టీ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తున్నారని,అర్హులైన పేదలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని మండిపడ్డారు.ఇప్పటికైనా పాలకులు పక్షపాత ధోరణి వీడి,రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ న్యాయం చేయాలని శీలం కోటేశ్వరి ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

వలిగొండలో ఘనంగా 70వ క్రీడోత్సవాలు -- జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

20 జట్లు పాల్గొన్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు -- విజేతలకు బహుమతుల ప్రదానం

సి.కె. న్యూస్ -- వలిగొండ మండల ప్రతినిధి బాలరాజు: నవంబరు17.





యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 70వ క్రీడోత్సవాల్లో భాగంగా స్థానిక సర్పంచ్ ఎంపీడీవో సమక్షంలో అండర్-17 బాలుర జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఘనంగా ప్రారంభించారు. కీర్తిశేషులు తుమ్మల రామ్‌రెడ్డి, వసంత గార్ల జ్ఞాపకార్థం వారి కుమారులు తుమ్మల వెంకటరెడ్డి, సంధ్యారాణి కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సహకారంతో ఈ క్రీడోత్సవాలను నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా సుమారు 20 జట్లు పాల్గొని ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించాయి. క్రీడోత్సవ బహుమతుల్లా దాతలు శాలువాతో ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఎంఈఓ, మండల పరిధిలోని వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, మండల మరియు జిల్లా స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పోటీల్లో విజయం సాధించిన జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. నిర్వాహకులు, దాతల సహకారంతో క్రీడోత్సవాలు విజయవంతంగా నిర్వహించడంతో విద్యార్థులు, క్రీడాభిమానుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

కన్నవారికి కడుపుకోత, 17 సం,, ఉడుత లావణ్యకు కన్నీటి వీడ్కోలు!

- పార్థివదేహానికి నివాకులర్పించిన మాజీ ప్రజా ప్రతినిధులు,
- మాజీ జడ్పీటిసి కేసిరెడ్డి వెంకటరమణ చిన్నారెడ్డి
- మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి
- మాజీ మండల అధ్యక్షులు గజ్జె ఈదన్న యాదవ్





సి.కె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:చిన్నంబావి మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో ఉడుత లావణ్య (17) మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఉడుత లావణ్య అకాల మరణ వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గజ్జే ఈదన్న యాదవ్ ఉడుత లావణ్య పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మాజీ సర్పంచ్ సువర్ణ కురుమయ్య, మల్లికార్జున్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ తగరం కురుమయ్య, దేగ శేఖర్ యాదవ్, రామ్ చందర్, అంజనేయులు తదితరులు పాల్గొని ఉడుత లావణ్య మృతికి సంతాపం ప్రకటించారు. చిన్న వయసులోనే తీరని విషాదం! కన్నవారికి కడుపుకోత మిగిల్చి 17 ఏళ్ల ప్రాయంలోనే లావణ్య మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. నిండు నూరేళ్లు జీవించాల్సిన యువతి అకాల మరణం అందరినీ కలచివేసింది. ఈ విషాద సమయంలో లావణ్య కుటుంబ సభ్యులకు వారి బంధుమిత్రులకు బీఆర్ఎస్ నాయకులు అండగా నిలిచి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

చింతకాని మండలంలో సహకార రంగానికి మరో కొత్త ముందడుగు!


మండలంలో ఇక మూడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు!



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలంలో సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నూతనంగా పందిళ్ళపల్లి సహకార సంఘం ఏర్పాటుకు ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో మండలంలో సహకార సంఘాల సంఖ్య మూడుకు చేరింది. చింతకాని సహకార సంఘంచింతకాని ప్రాంత రైతులకు సహకార సేవలు అందించే సంఘం.నాగులవంచ సహకార సంఘం
నాగులవంచ ప్రాంత రైతులకు వ్యవసాయ సహకార సేవలు అందించే సంఘం.
పందిళ్ళపల్లి సహకార సంఘం.ప్రభుత్వం తాజాగా జీవో విడుదల చేయడంతో నూతనంగా ఏర్పాటు కానున్న సహకార సంఘం. సహకార సంఘాల వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలు: రైతులకు వ్యవసాయ రుణాల సదుపాయం పొందే అవకాశం.
ఎరువులు, విత్తనాల సరఫరాలో సహకారం. రైతుల ఆర్థిక అవసరాలకు చేయూత.లి
వ్యవసాయ అభివృద్ధికి ప్రోత్సాహం. స్థానిక రైతులకు సహకార సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం. రైతుల సమస్యలను స్థానిక స్థాయిలో పరిష్కరించుకునేందుకు అవకాశం.
ప్రధాన ఉద్దేశం:సహకార సంఘాలు రైతుల ఆర్థిక అభివృద్ధికి, వ్యవసాయ రంగం బలోపేతానికి కీలకమైన వేదికలుగా నిలవాలి. కొత్తగా ఏర్పాటయ్యే పందిళ్ళపల్లి సహకార సంఘం ద్వారా ఆ ప్రాంత రైతులకు కూడా మెరుగైన సేవలు అందాలని ఆశిద్దాంలి.
రైతు సంక్షేమమే లక్ష్యం -- సహకార వ్యవస్థే బలం!చింతకాని మండలంలో మూడు సహకార సంఘాలు ఏర్పాటు కావడం వ్యవసాయ రంగానికి శుభపరిణామం.
ప్రజల ప్రయోజనార్థం ఈ సమాచారం అందిస్తున్నాము.

చేగుంటలో యువతి అదృశ్యం,

(సీ కే న్యూస్) చేగుంట :చేగుంట పట్టణ కేంద్రంలో రైల్వే గేటు వద్ద యువతి అదృశ్యం వివర ప్రకారం, రాజ్ పల్లి గ్రామానికి చెందిన బిర్లా అఖిల వయస్సు (22) భర్త నర్సింలు, కులం కురుమ, వృత్తి వ్యవసాయం మంగళ వారం నాడు ఉదయం 10.30 కి, చేగుంట పోలీస్ స్టేషన్ ముందుగల బస్ స్టాప్ వద్ద తన రెండు సంవత్సరాల కూతురు రక్షితతో తప్పిపోయినది, ఇట్టి విషయంలో అఖిల, భర్త బీర్ల నర్సింలు, ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు,



పట్టణంలోని మహాలక్ష్మివాడలో పోలీస్ మీకోసం కార్యక్రమం

- రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన
- విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరుగా క్రీడా పోటీలు నిర్వహణ
- 17 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్
- మహిళల భద్రతకు షీ టీమ్స్ ద్వారా ప్రత్యేక అవగాహన
- విద్యార్థులు ఉన్నత లక్షల ఏర్పరచుకోవాలి
- రోడ్డు భద్రతా నియమాలు పాటించిన పదిమందికి హెల్మెట్ల పంపిణీ
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



సికె.న్యూస్. అతనిది.ఆదిలాబాద్ :మహాలక్ష్మివాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారికి పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు పరేడ్ ద్వారా గౌరవ వందనం సమర్పించి ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు పోలీసు వ్యవస్థను మరింత చేరువ చేయడంతో పాటు పోలీసు శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించడం, ప్రజలను వివిధ సామాజిక అంశాలపై చైతన్యపరచడం లక్ష్యంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ మీకోసం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కష్టపడి చదవాలని సూచించారు. కేవలం చదువుతోనే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఒక మంచి అలవాటు, హాబీ ఉండటం వల్ల ఏకాగ్రత, క్రమశిక్షణ పెంపొందుతాయని పేర్కొన్నారు. టెక్నాలజీని సద్వినియోగం చేసుకుంటూ ప్రతి సబ్జెక్టును అర్థం చేసుకొని చదవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ కష్టపడి పనిచేసినప్పుడే ఉన్నత లక్ష్యాలను సాధించగలరని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించాలని సూచించారు. రోడ్డు భద్రతపై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా ప్రోత్సహించాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న పది మందికి హెల్మెట్లను అందజేసి ప్రోత్సహించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని, వాటి అక్రమ రవాణా, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. బాల్యవివాహాలకు సంబంధించిన సమాచారం తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని విద్యార్థులకు సూచించారు. మహిళల భద్రతపై షీ టీమ్స్ సభ్యులు ప్రత్యేక అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, షీ టీమ్స్ ద్వారా తక్షణ సహాయం, భరోసా కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరుగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడా పోటీలను నిర్వహించారు. పట్టణంలోని ఆరు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు జిల్లా ఎస్పీ బహుమతులు అందజేసి అభినందించారు. చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తూ శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం మహాలక్ష్మివాడలో నూతనంగా ఏర్పాటు చేసిన 17 సీసీటీవీ కెమెరాలను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నివారణకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ మాధవి, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎస్ఐలు ఎస్. జీవన్ రెడ్డి, లీలాకృష్ణ, జిల్లా ట్రైబల్ స్పోర్ట్స్ అధికారి పార్థసారథి, వార్డు నంబర్ 1 కౌన్సిలర్ మీరాబాయి, టీఏటీఎఫ్ అధ్యక్షుడు లచ్చిరాం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిల్లి కిషన్, ఎన్‌సీసీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఆర్గానిక్ సాగులో అదరహో.. జీవీఆర్



- రసాయనాలు లేకుండానే నాణ్యమైన వరి దిగుబడి..
- ఆర్గానిక్ సాగుతో ఆదర్శంగా నిలుస్తున్న జీవీఆర్
- కంకినిండా గింజలు.. పంట నాణ్యతపై వ్యవసాయ అధికారుల ప్రశంసలు

సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్మూరు నవంబర్ 17 2026:రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం లేకుండానే ప్రకృతి సిద్ధమైన పద్ధతుల్లో వరి సాగు చేస్తూ ఆరికాయలపాడు గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు (జీవీఆర్) ఆదర్శంగా నిలుస్తున్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తూ ఆయన సాగు చేసిన వరి పంట ప్రస్తుతం ఏపుగా పెరిగి, కంకుల నిండా గింజలతో కళకళలాడుతోంది. మంగళవారం మండల వ్యవసాయ అధికారి అవుకు నరసింహారావు, వ్యవసాయ విస్తరణ అధికారి సైదులు పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించకుండానే పంట ఆరోగ్యకరంగా పెరగడం అభినందనీయమన్నారు. వరి కంకులు గింజలతో నిండుగా ఉండటంతో పాటు తాలు గింజలు కనిపించకపోవడం పంట నాణ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. సమీపంలోని ఇతర వరి పొలాలతో పోలిస్తే కంకుల సంఖ్య అధికంగా ఉండటం, గింజల నాణ్యత బాగుండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతు జీవీఆర్ తన సాగు విధానాలను వివరిస్తూ.. వరి నాటిన 25 రోజుల తర్వాత కలుపు నివారణ కోసం రసాయన మందులు వినియోగించకుండా నూకలు చల్లినట్లు తెలిపారు. దీంతో కలుపు పెరుగుదల తగ్గడంతో పాటు వరి మొక్కలు ఏపుగా పెరిగాయని చెప్పారు. అక్కడక్కడా మిగిలిన కలుపును కూలీలతో తొలగించినట్లు వివరించారు. రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా వేపపిండి, వానపాముల ఎరువును రెండుసార్లు వినియోగించినట్లు తెలిపారు. చీడపీడల నివారణకు వేపనూనె, ఆవు మూత్రం, ఆవుపేడతో తయారు చేసిన జీవామృతాన్ని పిచికారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ విధానాల వల్ల భూసారం పెరగడంతో పాటు నేల గుల్లబారి, మొక్కలు దృఢంగా పెరిగాయని వివరించారు.అనంతరం వ్యవసాయ అధికారి నరసింహారావు మాట్లాడుతూ రైతులు తమకున్న వ్యవసాయ భూమిలో కొంత భాగాన్నైనా సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. రసాయన రహిత ఆహార ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతి సిద్ధమైన సాగు విధానాలపై రైతులు అవగాహన పెంచుకోవాలని, జీవీఆర్ అనుసరిస్తున్న ఆర్గానిక్ సాగు విధానం ఇతర రైతులకు స్ఫూర్తిదాయకమని అభినందించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) సైదులు, రైతులు వల్లభనేని వేణుమాధవ్, వడ్లమూడి రమేష్‌బాబు, కట్ట ఖాదర్‌బాబు, గంజి అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో చెక్ పోస్ట్ ఏర్పాటు.... ఎస్సై గజ్జల నరేష్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.జిల్లా కమిషనర్ సిపి సునీల్ దత్ గారు ఆదేశాల మేరకు చింతకాని మండలం చిన్నమండవ ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో చిన్నమండవ గ్రామంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు ఎస్సై గజ్జల నరేష్ తెలిపారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కమిషనర్ ఆదేశం మేరకు ఆంధ్ర సరిహద్దు ప్రాంతం నుంచి అక్రమ ఇసుక లేదా రేషన్ బియ్యం గంజాయి రవాణా జరిగినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మరియు బైండోవర్ కేసు లు నమోదు చేస్తామని ఎస్సై అన్నారు.... ఈ సందర్భంగా సర్పంచ్ పర్చ రామచందర్రావు మాట్లాడుతూ ఆంధ్ర సరిహద్దు ప్రాంతం ఇసుక మరియు రేషన్ బియ్యం గంజాయి లాంటివి అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినందుకు కమిషనర్ సునీల్ దత్ కి చింతకాని ఎస్ఐ నరేష్ కి గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు సర్పంచ్ తెలిపారు..

చేయూత పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం రైల్వే కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని 21 మంది చేయూత పెన్షన్ లబ్ధిదారులకు డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంజూరు పత్రాలనుఅందజేశారు. గ్రామంలో వితంతు మరియు ఒంటరి మహిళలు వికలాంగ చేయూత పెన్షన్ లబ్ధిదారులకు ఈ పత్రాలను ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత పెన్షన్ లు మంజూరు చేసినట్లు ఇది డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క గారి కృషివల్లే సాధ్యమైందని తెలియజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు బట్టి కృషి అభినందనీయమని కొనియాడారు. ప్రజా ప్రభుత్వానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారు. త్వరలోనే లబ్ధిదారుల ఖాతాలో పెన్షన్ డబ్బులు జమ అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ గంటా బాబు కాంగ్రెస్ నాయకులు గంధం వెంకటరత్నం, కాంపల్లి వసంత, భూక్య శారద, అరుమళ్ళ పుల్లమ్మ. ఆలస్యం నర్సయ్య. భూక్యా లక్ష్మ .. తదితరులు పాల్గొన్నారు

కూలీల ప్రాణాలతో చెలగాటమాడితే

కఠిన చర్యలు తప్పవు

- ఆటో డ్రైవర్లకు ఎస్సై సంధ్య హెచ్చరిక.. రోడ్డు భద్రతపై అవగాహన



సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ నవంబర్ 17 2026: వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలను ఆటోల్లో పరిమితికి మించి తరలిస్తూ వారి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని ఏన్మూరు ఎస్సై సంధ్య ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆటోల్లో అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకుని ప్రమాదాలకు కారణమైతే ఉపేక్షించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో పోలీసు సిబ్బందితో కలిసి ఆమె వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ పనుల నిమిత్తం కూలీలను తరలిస్తున్న ఆటోలను ఆపి డ్రైవర్లకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆటో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్ల వాహనంపై నియంత్రణ కోల్పోయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వివరించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కారణంగా ఎన్నో కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.అనంతరం ఆటోల్లో ప్రయాణిస్తున్న కూలీలతోనూ ఎస్సై మాట్లాడారు. పనులకు త్వరగా చేరుకోవాలనే తొందరలో ఆటోల్లో కిక్కిరిసి ప్రయాణించి ప్రాణాలను పణంగా పెట్టవద్దని సూచించారు. డ్రైవర్లు కూడా కూలీలను ఆదాయ వనరుగా కాకుండా తమ బాధ్యతగా భావించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని పేర్కొన్నారు. రహదారి భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రమాదాల నివారణకు పోలీసులు సూచించిన మార్గదర్శకాలను అనుసరించాలని ఎస్సై సంధ్య కోరారు.

ఘనంగా గ్రానైట్ ట్రేడర్స్, మార్కర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం, వన సమారాధన

ఖమ్మం:సీకే న్యూస్ ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ మార్కర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వనసామారాధన కార్యక్రమం మరియు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం తెల్దారుపల్లిలోని మామిడి తోటలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తంబూరి దయాకర్ రెడ్డి హాజరై నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా పాషా, ఉపాధ్యక్షుడిగా భద్రం, కోశాధికారిగా ఆకుల సైదులు, కార్యదర్శిగా జానీ పాషాను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య సమన్వయకర్తలుగా గౌరవ సలహాదారులు అదాలత్ నరేందర్, వెంపటి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్ మరియు నూనావత్ కిషన్ వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మార్కర్ అసోసియేషన్ సభ్యులు సుమారుగా 200 మంది హాజరై నూతన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలియజేసి వారి యొక్క ఐక్యతను చాటుకున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పల్లె పల్లెకు పయనం..
ఈ నెల 19 నుంచి ఆడే గజేందర్ గారు 'పల్లె నిద్ర' కార్యక్రమం


| ఇచ్చోడ మండలం కోకస్ మన్నూర్ గ్రామం నుంచి ప్రారంభం



సికె.న్యూస్.బోథ్:బోథ్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సంక్షేమమే ఆశయంగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, ఆదిలాబాద్ జిల్లా =+క్ర=నా అధ్యక్షుడు ఆడే గజేందర్ గారు ప్రత్యేక కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలనే లక్ష్యంతో, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు ఈ నెల 19వ తేదీ నుంచి 'పల్లె నిద్ర' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.
ఇందులో భాగంగా ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ, గ్రామాల్లోనే బస చేస్తూ ప్రజల సమస్యలను,జిల్లా ఇంచార్జి మంత్రి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయనున్నారు.ఈ కార్యక్రమాన్ని ఇచ్చోడ మండలం కోకస్ మన్నూర్ గ్రామం నుంచి ప్రారంభించనున్నారు రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలను గుర్తిస్తూ, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవ చేయడమే తన లక్ష్యమని ఆడే గజేందర్ గారు పేర్కొన్నారు

వలిగొండలో ఘనంగా 70వ క్రీడోత్సవాలు --
జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

20 జట్లు పాల్గొన్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు -- విజేతలకు బహుమతుల ప్రదానం



సి.కె. న్యూస్ -- వలిగొండ మండల ప్రతినిధి బాలరాజు: నవంబరు17.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 70వ క్రీడోత్సవాల్లో భాగంగా స్థానిక సర్పంచ్ ఎంపీడీవో సమక్షంలో అండర్-17 బాలుర జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఘనంగా ప్రారంభించారు. కీర్తిశేషులు తుమ్మల రామ్‌రెడ్డి, వసంత గార్ల జ్ఞాపకార్థం వారి కుమారులు తుమ్మల వెంకటరెడ్డి, సంధ్యారాణి కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సహకారంతో ఈ క్రీడోత్సవాలను నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా సుమారు 20 జట్లు పాల్గొని ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించాయి. క్రీడోత్సవ బహుమతుల్లా దాతలను శాలువాతో ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఎంఈఓ, మండల పరిధిలోని వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, మండల మరియు జిల్లా స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పోటీల్లో విజయం సాధించిన జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. నిర్వాహకులు, దాతల సహకారంతో క్రీడోత్సవాలు విజయవంతంగా నిర్వహించడంతో విద్యార్థులు, క్రీడాభిమానుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

పశువుల దొంగతనం, జంతు వధ కేసులో
మరో నిందితుడి అరెస్ట్, రిమాండ్

| ముగ్గురు కలిసి పశువులను దొంగిలించి బైంసాకు తరలింపు
| దొంగిలించిన పశువులను వధించి మాంసం విక్రయించిన నిందితులు
| గతంలో ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించగా, తాజాగా మరో నిందితుడి అరెస్ట్
| బోథ్ సీఐ డి సాయి నాథ్

సికె.న్యూస్.బోథ్ బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన పశువుల దొంగతనం, జంతు వధ కేసులో పరారీలో ఉన్న మరో నిందితుడిని బోథ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం.. నిందితులు ముగ్గురు కలిసి పశువులను దొంగిలించి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో పథకం రూపొందించారు. ఈ క్రమంలో బైంసా నుంచి మాక్స్ బొలెరో పికప్ వాహనంలో బయలుదేరి ఇచ్చోడ, సోనాల మీదుగా సాకేరా గ్రామానికి చేరుకున్నారు. అక్కడ ఒక ఇంటి బయట కట్టివేసి ఉన్న ఎడ్లను ముందుగానే గుర్తించి, అర్ధరాత్రి సమయంలో వాటిని దొంగిలించి వాహనంలో ఎక్కించుకొని బైంసాకు తరలించారు.అనంతరం దొంగిలించిన ఎడ్లను వధించి మాంసం విక్రయించగా వచ్చిన డబ్బులను ముగ్గురు నిందితులు పంచుకున్నారు. ఈ కేసులో గతంలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా, మిగిలిన నిందితుడి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.ఈ క్రమంలో ఈరోజు (17.11.2026) మధ్యాహ్నం బోథ్‌లోని కోరమండల్ సమీపంలో ఉన్న టీ దుకాణం వద్ద నిందితుడు అబ్దుల్ సాజిద్ ఏ జావీద్‌ను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి నగదు, వివో సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.
నిందితుడి వివరాలు:
-2: అబ్దుల్ సాజిద్ ఏ జావీద్ (23), ం/శీ వాహెద్, నయా ఆబాది గల్లి, బైంసా, నిర్మల్ జిల్లా.ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించగా, తాజాగా మరో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసాను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం...



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఆరు గ్యారెంటీలో చెప్పిన మాట ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్లు పంపిణీ చేస్తూ నిరుపేద ప్రజలకు అండగా సీఎం ...
ప్రజా పాలనలో ప్రజల సంక్షేమం కోసం గద్వాల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ఎమ్మెల్యే లి ...
గద్వాల పట్టణంలో లబ్ధిదారులకు కొత్త పింఛన్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు .
ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల టౌన్ సంబంధించిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.గద్వాల నియోజకవర్గంలో గద్వాల టౌన్ 925 మందికి పింఛన్లు మంజూరయ్యాయని వెల్లడించారు.
అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చేయూత పింఛన్లు ప్రొసిడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ....
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయూత పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుంది. లబ్ధిదారులు అందరికీ హార్థిక శుభాకాంక్షలు...
రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేకపోయినా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. పేదల సంక్షేమం, ప్రజల ఆత్మగౌరవమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. పింఛన్ కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో ప్రజాప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేసిందన్నారు.
గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి కొరకు భవిష్యత్తులో నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేయాలని కృషి చేయడం జరుగుతుంది ప్రభుత్వ సహాయ సహకారాలతో కృషి చేస్తానని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, కౌన్సిలర్స్, మాజీ కౌన్సిలర్స్, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ పారిశ్రామిక రంగానికి మరో మైలురాయి



| తిగాపూర్‌లో జేహెచ్ ఏరోస్పేస్ టూలింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం
| అత్యాధునిక ఏరోస్పేస్ కేంద్రంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు -- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
| మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం

షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి నవంబర్ 17:షాద్‌నగర్ నియోజకవర్గ పారిశ్రామిక అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. కొత్తూరు మండలం తిగాపూర్ గ్రామంలో జేహెచ్ ఏరోస్పేస్ సంస్థ ఏర్పాటు చేసిన అత్యాధునిక టూలింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. తిగాపూర్ గ్రామంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఏరోస్పేస్ టూలింగ్ కేంద్రం ఏర్పాటు కావడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కేంద్రం షాద్‌నగర్ పారిశ్రామిక ప్రగతికి మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.విమానాలు, ఏరో ఇంజిన్ల తయారీ, నిర్వహణకు అవసరమైన అత్యాధునిక టూల్స్, ఫిక్చర్లను ఈ కేంద్రంలో తయారు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు దిగుమతులపై ఆధారపడిన ఏరోస్పేస్ రంగంలో దేశీయ తయారీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఈ సంస్థ కీలకంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి ప్రెసిషన్ ఇంజినీరింగ్ హబ్‌గా తీర్చిదిద్దడంతో పాటు తెలంగాణలో ఆధునిక పరిశ్రమల అభివృద్ధికి ఇటువంటి సంస్థలు దోహదపడతాయని తెలిపారు. స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఈ పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తూ, పారిశ్రామిక అభివృద్ధితో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. షాద్‌నగర్ ప్రాంతంలో మరిన్ని పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.
అనంతరం జేహెచ్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధులు విశాల్, వెంకటేష్‌తో పాటు సంస్థ బృందానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందనలు తెలిపారు. ఈ సంస్థ మరింత అభివృద్ధి సాధించి షాద్‌నగర్ నియోజకవర్గ పారిశ్రామిక రంగానికి, తెలంగాణ రాష్ట్ర ప్రగతికి విశేషంగా దోహదపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, అంబటి ప్రభాకర్, సాయిలు, కొర్ర రవి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

క్యాబ్ డ్రైవర్ ముసుగులో కల్తీ మద్యం దందా.. ఇద్దరు అరెస్ట్

| శంషాబాద్‌లో గ్రేటర్ హైదరాబాద్ డీటీఎఫ్ అధికారుల దాడులు
| 10 ఫుల్ బాటిళ్ల కల్తీ మద్యం, 30కి పైగా ఖరీదైన బ్రాండ్ల ఖాళీ సీసాలు స్వాధీనం



రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ సి కే న్యూస్ ప్రతినిధి నవంబర్ 17 :శంషాబాద్:క్యాబ్ డ్రైవర్ ముసుగులో కల్తీ మద్యం తయారు చేసి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. చీప్ లిక్కర్‌ను ఖరీదైన విదేశీ మద్యం బ్రాండ్ల సీసాల్లో నింపి అధిక ధరలకు విక్రయిస్తున్న అక్రమ దందాను గ్రేటర్ హైదరాబాద్ డీటీఎఫ్ బృందం బట్టబయలు చేసింది.గ్రేటర్ హైదరాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. వంగలి అశోక్ (43) గతంలో బగ్గా డిస్టిలరీలో పనిచేసి, ప్రస్తుతం క్యాబ్ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో శంషాబాద్‌లోని శాతమ్రాయి ప్రాంతంలో తన నివాసంలోనే కల్తీ మద్యం తయారీకి పాల్పడ్డాడు.మహమ్మద్ యాకూబ్ పాషా (29) నిర్వహిస్తున్న స్క్రాప్ దుకాణం నుంచి జానీ వాకర్, డివార్స్, 100 పైపర్స్ వంటి ఖరీదైన బ్రాండ్ల ఖాళీ మద్యం సీసాలను అశోక్ కొనుగోలు చేసేవాడు. వాటిలో రూ.560 విలువ చేసే డౌన్ టౌన్ వంటి చీప్ లిక్కర్‌ను నింపి, ఖరీదైన బ్రాండ్ల పేరుతో అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నాడు.
పక్కా సమాచారంతో దాడులు
ఈ అక్రమ వ్యాపారంపై సమాచారం అందుకున్న కానిస్టేబుల్ ధనుంజయ్ విషయాన్ని డీటీఎఫ్ సీఐ నరేందర్‌కు తెలియజేశారు. దీంతో సీఐ నరేందర్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులు శాతమ్రాయిలోని అశోక్ నివాసంపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 10 ఫుల్ బాటిళ్ల కల్తీ మద్యంతో పాటు 30కి పైగా ఖరీదైన బ్రాండ్ల ఖాళీ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అశోక్ ఇచ్చిన సమాచారంతో ఖాళీ సీసాలను సరఫరా చేస్తున్న యాకూబ్ పాషాను కూడా అరెస్ట్ చేశారు.
కొనుగోలుదారులపైనా నిఘాలి
నిందితులు ఈ కల్తీ మద్యాన్ని స్థానికంగా సుమారు 10 మందికి విక్రయించినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో కొనుగోలుదారులను కూడా త్వరలో విచారించనున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. అరెస్టు చేసిన నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న మద్యాన్ని తదుపరి చర్యల నిమిత్తం శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ దాడుల్లో సీఐ నరేందర్‌తో పాటు ఎస్సైలు హనుమంతు, నజీర్ పాషా, ఇన్‌ఛార్జ్ సీఐ భరత్ కుమార్, సిబ్బంది ధనుంజయ్, అభినయ్, కిషన్, భాస్కర్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఓవరాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీనిఅందుకున్న ఎం.జె.పి
బోనకల్ కళాశాల విద్యార్థులు.



సి.కె ,న్యూస్ చింతకాని ప్రతినిధిలఉమ్మడి ఖమ్మం జిల్లా ఎం జె పి టి బి సి డబ్ల్యూ ఆర్ ఎస్ డిస్ట్రిక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ 2026 అండర్ 19 బాయ్స్ విభాగం 14-11-2026 జరిగిన డిస్ట్రిక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ అండర్ 19 విభాగం నుండి 12 జట్లు పోటీ పడగా అందులో బోనకల్ జూనియర్ కాలేజీ విద్యార్థులు అన్ని గేమ్స్ లో ఆడి గెలుపొందడం జరిగింది ఓవరాల్లా బోనకల్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్ సి ఈ రాంబాబు ఖమ్మం జిల్లా డిఎస్బి అండ్ ప్రిన్సిపాల్ సుబ్బు వారి చేతుల మీదుగా ఓవరాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీని బోనకల్ కళాశాల విద్యార్థులకు అందించడం జరిగింది ఈ కృషి పట్ల ఎంతో హార్డ్ వర్క్ చేసిన కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి వెంకట్రావు , పి వెంకటేశ్వర్లు అంతేకాకుండా కళాశాల సిబ్బంది విద్యార్థులకు అభినందించారు .

దేవాలయానికి రూ,1 లక్ష విరాళం

చేగుంట ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రఫీ



(సీ కే న్యూస్) చేగుంట :ప్రతి ఒక్కరికి దైవ భక్తి ఉండాలని చేగుంట ఉప సర్పంచ్ మరియు మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మమ్మద్ రఫీఅన్నారు. వెల్దుర్తి మండలం ఉప్పులింగాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కు తమ వంతు సహాయార్థంగా రూ, లక్ష విరాళంగా ముదిరాజ్ సంఘం నాయకులకు మంగళవారం చేగుంట ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మమ్మద్ రఫిక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గుత్తి మైసయ్య, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ఆర్థిక శాఖ ప్రేమ్ దాసు, కార్యవర్గ సభ్యులు సుదర్శన్, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల ఆయుధ నిల్వలు కలకలం

| "మాజీ మావోయిస్టుల సమాచారంతో భారీ ఆయుధ డంప్ స్వాధీనం"
| "280కి పైగా రాకెట్ లాంచర్లు పట్టివేత"
| "పీఎల్‌జీఏ ఫస్ట్ బెటాలియన్‌కు చెందినవిగా పోలీసుల అంచనా.?"
| "ఒకప్పక్క మహారాష్ట్ర అదవుల్లో మళ్లీ మావోయిస్టుల అలజడి"
| "మహారాష్ట్రలో కగార్ ఆపరేషన్ నిరంతర ప్రక్రియగా మారనుందా.?"
| "మావోయిస్టు ఉద్యమానికి ఎదురుదెబ్బలు"
| "లొంగుబాటు బాట పట్టిన వారికి భద్రత కల్పించేదెవరు.?"
| "మాజీ మావోయిస్టుల భద్రత ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది.?"



"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"తెలంగాణ సరిహద్దుల్లో మావోయిస్టుల ఆయుధ నిల్వలు కలకలం రేపుతున్నాయి.మాజీ మావోయిస్టులు అందించిన కీలక సమాచారంతో సరిహద్దు అటవీ ప్రాంతంలో భారీ ఆయుధ డంప్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ డంప్‌లో 280కి పైగా రాకెట్ లాంచర్లు బయటపడటం భద్రతా వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. స్వాధీనం చేసుకున్న ఆయుధాలు మావోయిస్టుల పీఎల్‌జీఏ ఫస్ట్ బెటాలియన్‌కు సంబంధించినవిగా పోలీసులు భావిస్తున్నారు...ఇటీవల మావోయిస్టు ఉద్యమానికి ఎదురుదెబ్బలు తగులుతున్న నేపథ్యంలో పలువురు అగ్రస్థాయి నాయకులు, దళ సభ్యులు లొంగుబాటు బాట పట్టడం గమనార్హం. ఈ క్రమంలో మాజీ మావోయిస్టులు అందిస్తున్న సమాచారం భద్రతా బలగాలకు కీలకంగా మారుతోంది. వారి సమాచారంతో అటవీ ప్రాంతాల్లో కేంద్ర బలగాలు గాలింపు చర్యలు చేపడుతూ ఆయుధ నిల్వలను గుర్తిస్తున్నట్లు తెలుస్తోంది..మావోయిస్టు ఉద్యమాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకు వచ్చిన విషయం మనందరికీ తెలిసిందే అయితే" మాజీ మావోయిస్టుల భద్రత ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది. వారు అందించే సమాచారంతో ఆయుధ డంపులు బయటపడుతున్న నేపథ్యంలో వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశాలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. లొంగుబాటు అనంతరం వారికి ప్రభుత్వం కల్పిస్తున్న రక్షణ ఎంతవరకు భరోసానిస్తోంది? అనే అంశం ప్రశ్నార్థకంగా మారింది..ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నలు చర్చకు వస్తున్నాయి...మావోయిస్టుల కదలికలు పూర్తిగా అదుపులోకి వచ్చాయనే అంచనాల మధ్య భారీ ఆయుధ డంప్ వెలుగులోకి రావడం భద్రతా బలగాలకు కొత్త సవాలుగా మారింది. ఛత్తీస్‌గఢ్‌తో పాటు మహారాష్ట్ర సరిహద్దు అటవీ ప్రాంతాలపై కూడా నిఘా మరింత కట్టుదిట్టం చేయాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కగార్ ఆపరేషన్‌కు మహారాష్ట్రలో మళ్లీ పని పడనుందా? మావోయిస్టుల ఆయుధ నిల్వలను పూర్తిగా గుర్తించే వరకు ఆపరేషన్లు నిరంతర ప్రక్రియగా కొనసాగనున్నాయా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి... ఒకవైపు భారీ ఆయుధాల స్వాధీనం.. మరోవైపు లొంగుబాటు బాట పట్టిన మాజీ మావోయిస్టుల భద్రతపై ఆందోళన.. ఇంకోవైపు భద్రతా బలగాల వ్యూహాలు.. మహారాష్ట్ర అటవీ ప్రాంతాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు మరోసారి దేశవ్యాప్తంగా ఆసక్తికర చర్చకు తెరలేపుతున్నాయి..

తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ స్పోర్ట్స్ హబ్‌గా మారుద్దాం: మంత్రి వాకిటి శ్రీహరి





- ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను దేశంలోనే అత్యుత్తమంగా నిర్వహించి తెలంగాణ సత్తా చాటుదాం-మంత్రి వాకిటి శ్రీహరి
- ఖేలో ఇండియా నిర్వహణకు రూ.203.36 కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు-మంత్రి వాకిటి శ్రీహరి
- రాబోయే 20 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి-మంత్రి వాకిటి శ్రీహరి
- ఇన్వెస్ట్ తెలంగాణ ద్వారా క్రీడా రంగానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం-మంత్రి వాకిటి శ్రీహరి
- తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు ప్రధాన వేదికగా తీర్చిదిద్దుతాం-మంత్రి వాకిటి శ్రీహరి
- ఖేలో ఇండియా నిర్వహణలో ప్రముఖ క్రీడాకారులు, మాజీ అంతర్జాతీయ క్రీడాకారుల భాగస్వామ్యం తప్పనిసరి-మంత్రి వాకిటి శ్రీహరి
- ప్రతి క్రీడా వేదికను దత్తత తీసుకుని పర్యవేక్షించేలా ప్రముఖ క్రీడాకారులకు బాధ్యతలు అప్పగించే ఆలోచన-మంత్రి వాకిటి శ్రీహరి
- డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో క్రీడా పండుగ వాతావరణం-మంత్రి వాకిటి శ్రీహరి
- దేశవ్యాప్తంగా వచ్చే వేలాది మంది క్రీడాకారులకు అత్యుత్తమ ఆతిథ్యం, వసతులు కల్పిస్తాం-మంత్రి వాకిటి శ్రీహరి
- గ్రామీణ, గురుకుల విద్యార్థులను క్రీడా పోటీలకు తీసుకొచ్చి వారిలో క్రీడా స్ఫూర్తి నింపుతాం-మంత్రి వాకిటి శ్రీహరి
- ఖేలో ఇండియా విజయంతో భవిష్యత్తులో క్రీడా రంగానికి రూ.1,500 కోట్ల నుంచి రూ.2,000 కోట్ల వరకు నిధులు సాధించే దిశగా కృషి చేస్తాం-మంత్రి వాకిటి శ్రీహరి
- క్రీడా వేదికల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం.. నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు-మంత్రి వాకిటి శ్రీహరి
- క్రీడాకారుల సూచనలను స్వీకరించి క్షేత్రస్థాయిలో అమలు చేస్తాం-మంత్రి వాకిటి శ్రీహరి

సి కె న్యూస్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యుత్తమ స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 నిర్వహణ తెలంగాణ క్రీడా చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలకబోతోందని పేర్కొన్నారు.మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఇన్వెస్ట్ తెలంగాణ, ఖేలో ఇండియా యూత్ గేమ్స్ అంశాలపై ప్రముఖ క్రీడా ప్రముఖులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. తెలంగాణ స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (క్రీడలు) వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ వీసీ అండ్ ఎండీ సోనిబాలాదేవి, క్రీడా శాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రముఖ క్రీడాకారులు జె.జె. శోభ, నీతా ఎల్. దాడ్వే, ఇస్మాయిల్ బేగ్, ఈషా సింగ్, అంబటి తిరుపతి రాయుడు, అగసర నందిని, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా, కల్నల్ నచ్ఛతర్ సింగ్ జోహల్, బోరియా మజుందార్, నిఖత్ జరీన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను తెలంగాణకు తీసుకురావడం ఒక గొప్ప అవకాశమైతే, వాటిని దేశంలోనే అత్యుత్తమంగా నిర్వహించడం అంతకంటే పెద్ద బాధ్యత అని పేర్కొన్నారు. గతంలో ఏడు ఎడిషన్లలో జరిగిన క్రీడా పోటీలకంటే మెరుగైన ప్రమాణాలతో ఎనిమిదో ఎడిషన్‌ను నిర్వహించి తెలంగాణ సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా మారుద్దాం-మంత్రి వాకిటి శ్రీహరి

తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా ప్రపంచ క్రీడా పటంలో ప్రత్యేక స్థానంలో నిలబెట్టాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమని మంత్రి శ్రీహరి తెలిపారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణను ఇందుకు ఒక గొప్ప అవకాశంగా ఉపయోగించుకుంటున్నామని చెప్పారు.రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతో పాటు గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దుతామని తెలిపారు.తెలంగాణలో ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులు ఎదగాలని, ప్రతి జిల్లాలో అత్యుత్తమ క్రీడా సదుపాయాలు అందుబాటులోకి రావాలని, భవిష్యత్తులో ఒలింపిక్స్ పతకాలు సాధించే క్రీడాకారులకు తెలంగాణ కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు.
క్రీడలను కేవలం పోటీలకే పరిమితం చేయకుండా యువత జీవన విధానంలో భాగంగా మార్చాలని, రాష్ట్రవ్యాప్తంగా క్రీడా సంస్కృతిని పెంపొందించాలని ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారని వివరించారు.

ఇన్వెస్ట్ తెలంగాణ ద్వారా క్రీడా రంగానికి పెట్టుబడులు

ఇన్వెస్ట్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర క్రీడా రంగానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆధునిక శిక్షణ కేంద్రాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్టేడియాలు, క్రీడా పరికరాలు, స్పోర్ట్స్ సైన్స్, ఇతర అనుబంధ రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలు కల్పించాలన్నది ప్రభుత్వ ఆలోచన అని వివరించారు.తెలంగాణలో క్రీడా రంగాన్ని కేవలం ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా పెట్టుబడులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అంతర్జాతీయ భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి చేయాలని భావిస్తున్నామని చెప్పారు.

రూ.203.36 కోట్లతో అంతర్జాతీయ స్థాయి క్రీడా సదుపాయాలు

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.203.36 కోట్లు కేటాయించారని మంత్రి తెలిపారు. ఈ నిధులను కేవలం తాత్కాలిక ఏర్పాట్ల కోసం కాకుండా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే శాశ్వత క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగిస్తున్నామని చెప్పారు.గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2002--2003లో అంతర్జాతీయ క్రీడా పోటీల కోసం నిర్మించిన మౌలిక సదుపాయాలను ఇప్పటికీ వినియోగిస్తున్నామని గుర్తుచేశారు.అదేవిధంగా ప్రస్తుతం అభివృద్ధి చేస్తున్న స్టేడియాలు, గ్రౌండ్లు, ట్రాక్‌లు, ఇతర క్రీడా సదుపాయాలు రాబోయే 15 నుంచి 20 ఏళ్లపాటు తెలంగాణ క్రీడాకారులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.గచ్చిబౌలి స్టేడియం, ఎల్బీ స్టేడియంతో పాటు ఇతర క్రీడా వేదికలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.

క్రీడాకారుల భాగస్వామ్యంతోనే విజయవంతమైన నిర్వహణ

ఖేలో ఇండియా నిర్వహణలో ప్రభుత్వ అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకొచ్చిన క్రీడాకారుల భాగస్వామ్యం అత్యంత అవసరమని మంత్రి పేర్కొన్నారు.తాను కూడా గతంలో క్రీడాకారుడినేనని, అందువల్ల క్రీడాకారుల అవసరాలు, సమస్యలు తనకు తెలుసని చెప్పారు. క్రీడాకారులు ఇచ్చే ప్రతి సూచనను గౌరవించి, ఆచరణ సాధ్యమైన వాటిని వెంటనే అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ప్రముఖ క్రీడాకారులకు ఒక్కో క్రీడా వేదిక బాధ్యత అప్పగించే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగాల్లో చేరి ప్రస్తుతం శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్లను ఆయా క్రీడలకు నోడల్ అధికారులుగా నియమించి ఏర్పాట్లను పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

ప్రతి చిన్న సమస్యను కూడా నిర్లక్ష్యం చేయొద్దు

క్రీడా పోటీల నిర్వహణలో చిన్నపాటి సమస్య కూడా రాష్ట్ర ప్రతిష్ఠపై ప్రభావం చూపే అవకాశం ఉందని మంత్రి హెచ్చరించారు.క్రీడాకారులకు వసతి, నాణ్యమైన ఆహారం, తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, రవాణా, క్రీడా పరికరాలు, గ్రౌండ్లు, ట్రాక్‌లు తదితర అన్ని సదుపాయాలు అత్యుత్తమంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.తాను స్వయంగా క్రీడా వేదికలను సందర్శిస్తూ నిర్మాణ పనులను రాత్రింబవళ్లు పర్యవేక్షిస్తున్నానని చెప్పారు. ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే సంబంధిత కాంట్రాక్టర్లు, బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

జిల్లాల వారీగా మంత్రులు, కలెక్టర్లకు బాధ్యతలు

హైదరాబాద్‌తో పాటు కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్ తదితర ప్రాంతాల్లో నిర్వహించే క్రీడా పోటీలకు సంబంధిత జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఇతర అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రతి క్రీడా వేదిక వద్ద ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం ఏ ఒక్క మంత్రి లేదా అధికారికి సంబంధించినది కాదని, తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ఠకు సంబంధించినదని స్పష్టం చేశారు. అందరూ ఒకే జట్టుగా పనిచేసి ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణలో క్రీడా పండుగ వాతావరణం

డిసెంబర్ 11 నుంచి 22 వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా క్రీడా పండుగ వాతావరణం నెలకొల్పాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి తెలిపారు.క్రీడా పోటీలకు సుమారు 7 నుంచి 8 వేల మంది క్రీడాకారులతో పాటు కోచ్‌లు, సాంకేతిక సిబ్బంది, ఇతర ప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు.దేశంలోని 28 రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారులకు తెలంగాణ ఆతిథ్యం చిరస్మరణీయంగా నిలిచేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.క్రీడల నిర్వహణలో కేవలం అధికారులు మాత్రమే కాకుండా ప్రజలు, యువత, విద్యార్థులు, ప్రముఖ క్రీడాకారులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

గ్రామీణ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి నింపుతాం

గ్రామీణ ప్రాంతాలు, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులను ప్రత్యేక బస్సుల ద్వారా క్రీడా వేదికలకు తీసుకువచ్చి పోటీలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి వెల్లడించారు.అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుల ఆటతీరును ప్రత్యక్షంగా చూసినప్పుడు గ్రామీణ విద్యార్థుల్లో కూడా తాము గొప్ప క్రీడాకారులుగా ఎదగాలనే పట్టుదల పెరుగుతుందని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఖేలో ఇండియా ఒక గొప్ప వేదికగా మారాలని ఆకాంక్షించారు.

క్రీడాకారుల సూచనలకంటే భాగస్వామ్యమే ముఖ్యం-మంత్రి శ్రీహరి

ప్రముఖ క్రీడాకారులు కేవలం సూచనలు ఇవ్వడానికే పరిమితం కాకుండా క్రీడా వేదికలకు వచ్చి యువ క్రీడాకారులను ప్రోత్సహించాలని మంత్రి కోరారు.“మీరు ఒక క్రీడా వేదికకు వచ్చి కూర్చున్నా అక్కడి వాతావరణమే మారిపోతుంది. మీ సమక్షం యువ క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. మీ అనుభవం, మీ సూచనలు, మీ భాగస్వామ్యం తెలంగాణ క్రీడా భవిష్యత్తుకు ఎంతో అవసరం” అని పేర్కొన్నారు.ప్రముఖ క్రీడాకారులకు ప్రత్యేక సమయ పట్టిక రూపొందించి ఆయా క్రీడా వేదికల్లో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.

తెలంగాణపై అంతర్జాతీయ మీడియా దృష్టి పడాలి-వాకిటి శ్రీహరి

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ద్వారా తెలంగాణ క్రీడా సామర్థ్యాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పాలని మంత్రి పేర్కొన్నారు.ప్రముఖ క్రీడాకారులు, క్రీడా దిగ్గజాలు, ఇతర ప్రముఖులను భాగస్వాములను చేయడం ద్వారా క్రీడలపై ప్రజల్లో మరింత ఆసక్తి పెంచాలని భావిస్తున్నామని తెలిపారు.కొన్ని రాష్ట్రాలు క్రీడా రంగంలో తెలంగాణకంటే మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయని, వాటితో పోటీపడే స్థాయికి తెలంగాణను తీసుకెళ్లాలంటే క్రీడా మౌలిక సదుపాయాలు, శిక్షణ, క్రీడాకారుల ప్రోత్సాహంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.ప్రముఖ క్రీడాకారుల ద్వారా ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు విస్తృత ప్రచారం కల్పించాలని, రాష్ట్రంలోని యువతను క్రీడల వైపు ఆకర్షించాలని సూచించారు.

ఒలింపిక్స్ లక్ష్యంగా తెలంగాణ క్రీడా రంగం

ఖేలో ఇండియా నిర్వహణ కేవలం ఒక క్రీడా కార్యక్రమానికి పరిమితం కాకూడదని, భవిష్యత్తులో ఒలింపిక్స్ స్థాయి క్రీడాకారులను తయారు చేసే దిశగా అడుగులు వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారని మంత్రి తెలిపారు. సంవత్సరంలో నాలుగు సీజన్లలో క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం, నిరంతర శిక్షణ, పోటీల ద్వారా క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడం ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.
రాష్ట్రంలో క్రీడా రంగానికి ప్రభుత్వం ఈ ఏడాది రూ.600 కోట్లకు పైగా బడ్జెట్ కేటాయించిందని చెప్పారు.ఖేలో ఇండియా గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించడం ద్వారా భవిష్యత్తులో క్రీడా శాఖకు రూ.1,500 కోట్ల నుంచి రూ.2,000 కోట్ల వరకు నిధులు సాధించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

ఖేలో ఇండియా విజయమే తెలంగాణ క్రీడా భవిష్యత్తుకు పునాది-మంత్రి వాకిటి శ్రీహరి

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించి, భవిష్యత్తులో ఏ జాతీయ లేదా అంతర్జాతీయ క్రీడా పోటీలైనా నిర్వహించగల సామర్థ్యం తెలంగాణకు ఉందనే నమ్మకాన్ని దేశవ్యాప్తంగా కల్పించాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు.“ఇది కేవలం క్రీడా పోటీల నిర్వహణ కాదు. తెలంగాణ క్రీడా చరిత్రలో ఒక కొత్త అధ్యాయానికి నాంది. మనమందరం ఒకే జట్టుగా పనిచేసి దేశంలోనే అత్యుత్తమ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను నిర్వహిద్దాం. తెలంగాణను దేశానికే కాదు, ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే స్పోర్ట్స్ హబ్‌గా మారుద్దాం” అని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

క్రీడాకారుల సూచనల కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూప్

ఖేలో ఇండియా ఏర్పాట్లపై అధికారులతో ఇప్పటికే ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ఇందులో ప్రముఖ క్రీడాకారులను కూడా చేర్చి వారి సూచనలు స్వీకరించాలని అధికారులకు సూచించారు.క్రీడా వేదికల్లో ఎదురయ్యే సమస్యలు, అవసరమైన మార్పులు, మెరుగైన నిర్వహణకు సంబంధించిన సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని కోరారు.ఆ సూచనలను పరిశీలించి ఆచరణ సాధ్యమైన వాటిని వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

ఓటీటీకి కన్నడ బ్లాక్‌బస్టర్..

ప్రేమద ఊరలి



కేవలం 60 షోలతో అతి సాధారణంగా థియేటర్లలో అడుగుపెట్టిన ఓ చిన్న సినిమా.. మౌత్ టాక్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఏకంగా రూ.139 కోట్లకు పైగా వసూళ్లు సాధించి కన్నడ చిత్ర పరిశ్రమలో సరికొత్త రికార్డు సృష్టించింది. ఆ సినిమానే 'ప్రేమద ఊరలి'. థియేటర్లలో విజయవంతంగా 50 రోజులు పూర్తి చేసుకున్న ఈ రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామా నవంబర్ 17నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగులో 'ప్రేమనే ఊరిలో' పేరుతోనూ ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. మనోజ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రంగాయణ రఘు, శ్రీరామ్, రామిక శివు, తపస్వినీ పూనాచ ప్రధాన పాత్రలు పోషించారు. భార్యను కోల్పోయిన నాగన్న అనే సాధారణ రైతు.. తన కుమారుడు సంతును పెంచుతూ కుటుంబ బంధాలకు ఇచ్చే విలువ చుట్టూ కథ సాగుతుంది. ఎలాంటి భారీ ప్రచారం లేకుండానే మొదలైన ఈ చిత్రం ప్రేక్షకుల ఆదరణతో కర్ణాటక వ్యాప్తంగా 450కి పైగా కేంద్రాలకు విస్తరించింది. విడుదలైన 26 రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరి, సుమారు 53 రోజుల్లో రూ.139.32 కోట్ల ప్రపంచవ్యాప్త గ్రాస్‌ను రాబట్టింది. ఇప్పుడు ఓటీటీలోనూ ఈ సంచలన విజయం ఎలాంటి ఆదరణ పొందుతుందో చూడాలి.

హాయ్ స్టార్!



ఆకాశంలో ఒక తార..

సెన్సార్ పూర్తి



దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ లవ్ అండ్ ఎమోషనల్ డ్రామా 'ఆకాశంలో ఒక తార'విడుదలకు సిద్ధమమైంది. పవన్ సాధినేని డైరెక్షన్‌లో రూపొందిన చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజాగా సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తికాగా, సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. మరోవైపు, విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్ర బృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది. తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో రిలీజైన ఈ ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇందులో సాత్విక వీరవల్లి కథానాయికగా నటిస్తుండగా, శృతి హాసన్ మరో కీలక పాత్రలో కనిపించనున్నారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాస్ తదితర ప్రముఖ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ప్రేమ, భావోద్వేగాల నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా నవంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. సెన్సార్ పూర్తి కావడం, ట్రైలర్‌కు వస్తున్న స్పందనతో దుల్కర్ అభిమానుల్లో సినిమా విడుదలపై ఆసక్తి మరింత పెరిగింది.

ఓటీటీలోనూ 'రణబాలి' రణగర్జన

థియేటర్లలో సందడి చేసిన 'రణబాలి' ఇప్పుడు ఓటీటీలోనూ తన సత్తా చాటుతోంది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన తర్వాత ప్రేక్షకుల నుంచి భారీ స్పందనను అందుకుంటోంది. ముఖ్యంగా హిందీ ప్రేక్షకులతో పాటు వివిధ భాషలకు చెందిన సినీ అభిమానులు ఈ సినిమాపై ఆసక్తి చూపిస్తున్నారు. సినిమాలో బ్రిటిష్ పాలన కాలం నాటి పరిస్థితులు, చారిత్రక సంఘటనల నేపథ్యాన్ని చూపించిన తీరు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. సినిమాలోని బ్రిటిష్ పాలన విధానాలపై కొంతమంది బ్రిటన్ నెటిజన్లు స్పందిస్తుండగా, మరికొందరు వలసవాద పాలనలో భారతీయులు ఎదుర్కొన్న దారుణాలను గుర్తుచేస్తూ పోస్టులు పెడుతున్నారు. ఇక విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న నటనకు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి. వీరిద్దరి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ, నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ చారిత్రక నేపథ్యాన్ని తెరపై ఆవిష్కరించిన విధానంపైనా ప్రశంసలు కురుస్తున్నాయి. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రానికి అజయ్-అతుల్ సంగీతం అందించారు. మొత్తానికి థియేటర్ల తర్వాత ఓటీటీలోనూ 'రణబాలి' తన ప్రభావాన్ని చూపిస్తూ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది.



'అవెంజర్స్: డూమ్స్‌డే'.. బుకింగ్స్ సునామీ

మార్వెల్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'అవెంజర్స్: డూమ్స్‌డే' బాక్సాఫీస్ వద్ద సందడి మొదలుపెట్టకముందే టికెట్ కౌంటర్ల దగ్గర ప్రకంపనలు సృష్టిస్తోంది. డిసెంబర్ 17న భారతీయ ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం అడ్వాన్స్ బుకింగ్స్‌లోనే సంచలన ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. విశేషమేమిటంటే.. అమెరికాలో కంటే ఒకరోజు ముందుగానే ఇండియాలో ఈ సినిమా విడుదల కానుంది. ఇప్పటికే బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ యాప్‌లలో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. బుక్‌మైషోలో గంటకు సుమారు 9 వేల టికెట్లు అమ్ముడవుతూ ప్రేక్షకుల్లో సినిమాపై ఉన్న క్రేజ్‌ను చాటుతున్నాయి. ఐమ్యాక్స్, 4డిఎక్స్, ఇన్ఫినిటీ విజన్ వంటి ప్రీమియం ఫార్మాట్లలో సినిమాను వీక్షించేందుకు అభిమానులు పోటీపడుతున్నారు. కొన్ని నగరాల్లో ఇన్ఫినిటీ విజన్ టికెట్ ధరలు రూ.2 వేల వరకు పలుకుతుండటం విశేషం. రుస్సో బ్రదర్స్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో రాబర్ట్ డౌనీ జూనియర్ 'డాక్టర్ డూమ్' అనే ప్రతినాయక పాత్రలో కనిపించనున్నారు. క్రిస్ ఎవాన్స్, క్రిస్ హేమ్స్‌వర్త్ వంటి స్టార్ హీరోలు కూడా భాగమవడంతో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇంగ్లీష్‌తో పాటు హిందీ, తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానున్న ఈ మార్వెల్ భారీ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి.



ఎన్టీఆర్.. డబుల్ ధమాకా?

మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ వరుస సినిమాలతో అభిమానులకు డబుల్ ట్రీట్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారా? ప్రస్తుతం 'డ్రాగన్' చిత్రంతో బిజీగా ఉన్న తారక్.. ఆ తర్వాత త్రివిక్రమ్ దర్శకత్వంలో 'గాడ్ ఆఫ్ వార్' ప్రాజెక్టును పట్టాలెక్కించనున్నారు. ఈ సినిమా జూలై నుంచి ప్రారంభం కానున్నట్లు ఇప్పటికే మేకర్స్ స్పష్టత ఇచ్చారు. అయితే ఇదే సమయంలో అనిల్ రావిపూడితో ప్రకటించిన మరో క్రేజీ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుందన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. అనిల్ రావిపూడి తన సినిమాలను తక్కువ సమయంలోనే పూర్తి చేస్తూ సంక్రాంతి బరిలో నిలిపేందుకు ప్లాన్ చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్‌తో ఆయన చేయబోయే సినిమా వచ్చే ఏడాదిలోనే ప్రారంభమవుతుందా? లేక త్రివిక్రమ్ సినిమా పూర్తయిన తర్వాతే సెట్స్‌పైకి వెళ్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు 'గాడ్ ఆఫ్ వార్' భారీస్థాయిలో తెరకెక్కనున్న నేపథ్యంలో దానికి ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. ఈలోగా అనిల్ రావిపూడి సినిమాను పూర్తి చేస్తే అభిమానులకు మరో స్పెషల్ ట్రీట్ దక్కినట్లే. మరి ఎన్టీఆర్ రెండు సినిమాలను సమాంతరంగా చేస్తారా? లేక పరుసగా పూర్తి చేస్తారా? అన్నదానిపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.



'418'.. ఓటీటీలో 20నుంచి..

థియేటర్లలో భారీ అంచనాల మధ్య విడుదలై మిక్స్‌డ్ టాక్‌ను సొంతం చేసుకున్న హారర్ థ్రిల్లర్ '418' ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. సెన్సేషనల్ మూస్ దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పణలో తెరకెక్కిన ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్ స్ట్రీమింగ్ తేదీని ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా ప్రకటించింది. నవంబర్ 20 నుంచి ఈ చిత్రం పాన్ ఇండియా భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. దర్శకుడు నాద గౌడ రూపొందించిన ఈ హారర్ థ్రిల్లర్‌లో చైత్ర జే ఆచార్, సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల ప్రధాన పాత్రలు పోషించారు. థియేటర్లలో మిశ్రమ స్పందన రాపడంతో ఈ సినిమాను మిస్ అయిన ప్రేక్షకులు ఇప్పుడు ఓటీటీలో చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ సంస్థ తమ నిర్మాణంలో రూపొందించిన తొలి హారర్ చిత్రంగా '418' ప్రత్యేకతను సంతరించుకుంది. జీజీ వెంకీ ఈ సినిమాకు సంగీతం అందించారు. థియేటర్లలో ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోయిన ఈ చిత్రం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై ఎలాంటి స్పందన అందుకుంటుందో చూడాలి.



గ్రామీ నామినేషన్లలో 'ధురంధర్ 2'కు షాక్

అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన గ్రామీ అవార్డులపై ఎన్నో ఆశలు పెట్టుకున్న బాలీవుడ్ చిత్రం 'ధురంధర్: ది రివెంజ్'కు నిరాశ ఎదురైంది. 2027 గ్రామీ అవార్డుల నామినేషన్లలో ఈ సినిమా సంగీతానికి చోటు దక్కలేదు. వివిధ విభాగాల్లో ఏకంగా ఎనిమిది ఎంట్రీలను పరిశీలన కోసం సమర్పించినప్పటికీ.. ఒక్క పాట కూడా తుది నామినేషన్ల జాబితాలోకి చేరలేకపోయింది. రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ స్పై థ్రిల్లర్‌కు శాశ్వత్ సన్దేవ్ సంగీతం అందించారు. ఇందులోని పాటలు దేశవ్యాప్తంగా మంచి ఆదరణ పొందడంతో అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు లభిస్తుందని చిత్రబృందం ఆశించింది. అయితే గ్రామీ నామినేషన్లలో ఆ ఆశలు నెరవేరలేదు. మరోవైపు భారతీయ సంగీతానికి మాత్రం ఈసారి గ్రామీల్లో అరుదైన గుర్తింపు లభించింది. దేవన్ ఏకాంబరం, సుషా ఆలపించిన తమిళ పాట 'వరువాయి' బెస్ట్ గ్లోబల్ మ్యూజిక్ పెర్ఫార్మెన్స్ విభాగంలో నామినేషన్ దక్కించుకుంది. గ్రామీ చరిత్రలో ఈ విభాగంలో నామినేషన్ పొందిన తొలి తమిళ పాటగా నిలిచింది. ఇక బ్రిటిష్ గాయని రే 11 నామినేషన్లతో ముందంజలో ఉన్నారు. 69వ గ్రామీ అవార్డుల వేడుక 2027 ఫిబ్రవరి 7న లాస్ ఏంజెలెస్‌లో జరగనుంది.

